# గ్రూప్ 4 పరీక్షలకు పకడ్బందీగా నిర్వహించాలి

రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి



16లో...

నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 28, జూన్ 2023 16 పేజీలు

## బడిబాటతో పాఠశాలల్లో
# పెరిగిన విద్యార్థుల సంఖ్య

- ✓ 4426 మంది విద్యార్థుల చేరిక
- ✓ ఇంటింటి ప్రచారం చేసిన ఉపాధ్యాయులు
- ✓ జూలై 6 వరకు కొనసాగనున్న బడి బాట



**నడిగూడెం, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపులో భాగంగా ప్రతి విద్యా సంవత్సరం ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేయాలనే దృఢ సంకల్పంతో ముందుగా విద్యార్థుల సంఖ్య పెంపుకు చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలోనే బడిబాట కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. మౌళిక వసతులను కల్పించడంతో పాటు విద్యార్థుల సంఖ్యను పెంచినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలంటే సౌకర్యాల కల్పనతో పాటు నాణ్యతతో కూడిన విద్యాబోధన, మెరుగైన ఫలితాలు సాధించాల్సి ఉంటుంది. అప్పుడే విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు ముందుకు వస్తారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రోత్సహించి ప్రభుత్వ పాఠశాలలకు పంపుతారు. ఈ నేపథ్యంలోనే ఈ విద్యా సంవత్సరం నిర్వహించిన బడిబాట సత్ఫలితాల

2లో...

## మోతె మండలానికి చేరుకున్న
# పీపుల్స్ మార్చ్ పాదయాత్ర



2లో...

**మోతె, ప్రభాతవార్త :** పాదయాత్రకు కోదాడ హుజూర్‌నగర్ కార్యకర్తలు నాయకుల పెద్ద సంఖ్యలో చేరుకోగా మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి మల్లు భట్టి విక్రమార్కకు ఘనంగా స్వాగతం పలికారు. ఆదిలాబాద్ నుంచి 1150 కిలోమీటర్ల పాదయాత్ర చేసి మోతెకు చేరుకున్నారు. గ్రామ గ్రామాలు తిరుగుతూ అన్ని వర్గాల ప్రజల్ని కలిసి వారి కష్టాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గద్దర్, మాజీ ఎమ్మెల్యే దామోదర్‌రెడ్డి, చెవిటి వెంకన్నయాదవ్, పందిరి నాగిరెడ్డి, కీసర సంతోష్‌రెడ్డి, ముదిరెడ్డి మదుసుదన్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేరాల అదుపునకు
# ప్రత్యేక దృష్టి సారించాలి



- తెలంగాణ రాష్ట్ర డిజిపి అంజని కుమార్
- ప్రజలకు పారదర్శకంగా సేవలందించాలన్న డిజిపి
- వర్టికల్స్ సమర్థవంతంగా అమలు చేయాలి
- పెండింగ్ కేసులు సంఖ్య తగ్గించేలా చర్యలు తీసుకోవాలని సూచన
- పోలీస్ ఉన్నతాధికారులు, కమీషనర్లు, జిల్లా ఎస్పిలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నేర సమీక్షా సమావేశం

2లో...

**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు వాటిని అదుపు చేయడానికి మరింత సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ డిజిపి అంజనీకుమార్ పోలీస్ అధికారులకు సూచించారు. మంగళవారం డిజిపి కార్యాలయం నుండి పోలీసు ఉన్నతాధికారులు, పోలీసు కమీషనర్లు, జిల్లా ఎస్పిలతో నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లాలో నేరాల నియంత్రించడానికి తీసుకుంటున్న చర్యలు, పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను జిల్లా ఎస్పి కె. అపూర్వరావుని డిజిపి అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని కేసుల పరిష్కారానికి

# బడిబాటతో పాఠశాలల్లో పెరిగిన విద్యార్థుల సంఖ్య

మొదటి పేజీ తరువాయి

నిచ్చింది. జూన్ 3 నుండి 17 వరకు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు బడి బాట చేపట్టిన సంగతి తెలిసిందే. ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. తల్లిదండ్రులను కలిసి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. పాఠశాలల్లో విద్యార్థులు సాధించిన విజయాలను, కరపత్రాల్లో ప్రమరించి ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడంలో ఉపాధ్యాయులు సఫలీకృతమయ్యారు. జిల్లాలో 986 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. 15 రోజుల పాటు నిర్వహించిన బడి బాటలో 4426 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరినట్లు జిల్లా విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఈ నెల 17న ముగిసిన బడిబాట తిరిగి 26న విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు ప్రారంభించారు. జూలై 6వ తేదీ వరకు బడి బాట కొనసాగనుంది. మరో 10 రోజుల పాటు బడి బాట నిర్వహించనున్నందున విద్యార్థుల సంఖ్య మరింత పెరగనుందని విద్యాశాఖ అధికారులు పేర్కొంటున్నారు. గత విద్యా సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగి ందని అధికారులు చెబుతున్నారు. బడి బాటలో 1వ తరగతిలో 2526 మంది విద్యార్థులు చేరారు. ప్రైవేట్ పాఠశాలల నుండి 2 నుండి 10వ తరగతి వరకు 1900 మంది విద్యార్థులు చేరినట్లు అధికారులు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల నుండి కూడా పలువురు విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ చేశారు. సరిపడా పాఠ్య పుస్తకాలు రాకపోవడంతో వచ్చిన మేరకు విద్యార్థులకు అందించారు. 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నారు. ఇప్పటి వరకు జిల్లాకు 49 శాతం మాత్రమే నోట్ పుస్తకాలు రాగా ఆయా మండలాలకు సరఫరా చేశారు. 3 లక్షల నోట్ పుస్తకాలు అవసరం ఉండగా 1.48 లక్షల నోట్ పుస్తకాలు మాత్రమే ఇప్పటి వరకు జిల్లా కేంద్రానికి చేరగా ఆయా పాఠశాలలకు సరఫరా చేశారు. మిగిలినవి సాధ్యమైనంత తొందరలో రానున్నట్లు అధికారులు పేర్కొన్నారు. నోట్ పుస్తకాలు కూడా సరిపడా రాకపోవడంతో ఆయా మండలాలకు సరఫరా అయిన మేరకు నోట్ పుస్తకాలు అందించారు. త్వరలో పూర్తి స్థాయిలో పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలను విద్యార్థులకు అందించనున్నారు. ఇప్పుడిప్పుడే తరగతుల నిర్వహణ ఊపందుకుంది. గత నాలుగైదు రోజుల క్రితం వరకు తీవ్రంగా ఎండలు ఉండడంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం అంతంతమాత్రంగానే ఉంది. వాతావరణం చల్లబడి వర్షాలు కురుస్తుండడంతో విద్యార్థులు బడి బాట పట్టారు. ఉపాధ్యాయులు కూడా తరగతులను ప్రారంభించారు. ఇదిలా ఉండగా మన ఊరు - మన బడి పనులు కూడా పాఠశాలల్లో కొనసాగుతున్నాయి. విద్యార్థులకు రాగి జావ అందిస్తున్నారు. మధ్యాహ్న భోజనాన్ని అమలు చేస్తున్నారు. మధ్యాహ్న భోజన మెనులో కొన్ని మార్పులు చేస్తూ ఆహార పదార్థాల సంఖ్యను పెంచడంతో విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉంది. కిచిడి, వెజిటేబుల్ కర్రీ బిర్యానీ మధ్యాహ్న భోజనంలో అందజేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో అమలుకు చర్యలు తీసుకుంటున్నారు. జూలై 6 వరకు బడి బాటను పకడ్బందీగా నిర్వహించి పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను మరింత పెంచే దిశగా ఉపాధ్యాయులు, ఎస్ఎంసి సభ్యులు, అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. మొదటి విడతగా పలు పాఠశాలల్లో మన ఊరు - మన బడి పనులు పూర్తి కావడంతో పాఠశాలలు ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి. మరి కొన్ని పాఠశాలల్లో పనులు ప్రగతిలో ఉన్నాయి. దీంతో భవిష్యత్‌లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయి.

# కస్తూరిబా గాంధీ పాఠశాల అదనపు తరగతి గదులు ప్రారంభం




**మఠంపల్లి జూన్ 27 ప్రభాతవార్త :** మండలంలోని బక్కమంతులగూడెంలో నిర్మించిన కస్తూరిబా గాంధీ పాఠశాలలో అదనపు తరగతి గదులు లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థుల కోసం దాతల సహకారంతో అదనపు తరగతి గదులను మంగళవారం ప్రారంభించారు. రౌండ్ టేబుల్ ఆఫ్ ఇండియా సంస్థ వారు రూ.20 లక్షలు, స్థానిక సాగర్ సిమెంట్ పరిశ్రమ వారు రూ. 5 లక్షలు, మై హోం సిమెంట్ పరిశ్రమ వారు రూ.5లక్షలతో అదనపు తరగతి గదులను ఏర్పాటు చేసి సంస్థ ప్రతినిధులు మంగళవారం ప్రారంభించారు. పాఠశాలలో గదులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పాఠశాల ఉపాధ్యాయులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గుండా బ్రహ్మారెడ్డికి చెప్పగా వెంటనే స్పందించిన ఆయన పరిశ్రమ అధికారులను, రౌండ్ టేబుల్ ఆఫ్ ఇండియా సంస్థను సంప్రదించి అదనపు తరగతి గదుల నిర్మాణానికి సహకరించారన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయనను అభినందించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రౌండ్ టేబుల్ ఆఫ్ ఇండియా సంస్థ ప్రతినిధులు డాక్టర్ శ్రీహర్ష, మనోజ్ బన్సాలి, సూరజ్‌గోనాక, సందీప్‌రెడ్డి, డాక్టర్ శాంతి, డాక్టర్ ప్రశాంతి, సంపత్, ఎంపిపి ముడావత్ పార్వతి, చింతా నాగిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, సాగర్ సిమెంట్ పరిశ్రమ విపి ఎం.వి.రమణ, మై హోం సిమెంట్ పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, సాగర్ డిజిఎం హరిదాస్, సుబ్రహ్మణ్యం, తూడి వెంకటరెడ్డి, మై హోం సిమెంట్ పరిశ్రమ డిజిఎం నాగేశ్వర రావు, జగన్నాధరావు, ఎంఈవో చత్రునాయక్, ఎంపిడివో మామిడి జానకిరాములు, పాఠశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

**మఠంపల్లి జూన్ 27 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించు కొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రేప్ కేసులో యువకుడికి జైలు శిక్ష

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** వంగాలవారం యాదగిరిగుట్ట పోలీసు స్టేషన్ ఇన్స్‌పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం 2019వ సంవత్సరం వంగపల్లి గ్రామం ఆశ్రమానికి చెందిన మైనర్ బాలిక రేప్ కేసులో వెంకటకొండూరు గ్రామానికి చెందిన పన్నీరు. కళ్యాణ్ తండ్రి గంధాయర్, వయస్సు 28 సంవత్సరాలు కలిగిన వ్యక్తికి ఫస్ట్ క్లాస్ ఏడీ జ్యుడిషియల్ కోర్టు భువనగిరి నిందితుడికి 25 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ. 2వేలు జరిమానా విధించినట్లు ఏసీపీ మరియు ప్రస్తుత అడిషనల్ ఎస్పీ యాదగిరిగుట్ట కే.నరసింహారెడ్డి, అడిషనల్ పీపీ పీ.సత్యనారాయణ, పోలీసు సిబ్బంది వెల్లడించారు. అదేవిధంగా బాధితురాలికి రూ. 5లక్షల నష్టపరిహారాన్ని ప్రకటించినట్లు తెలియజేశారు.



# నేరాల అదుపునకు ప్రత్యేక దృష్టి సారించాలి

మొదటి పేజీ తరువాయి



అధికారులు చూపిస్తున్న చొరవ, నేరాలకు పాల్పడిన నేరస్తులకు కోర్టులో శిక్షలు పడే విధంగా తీసుకుంటున్న ముందస్తు చర్యలను డిజిపికి జిల్లా ఎస్పి వివరించారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ ప్రజా అవసరాలకు అనుగుణంగా పోలీసుశాఖ పారదర్శకంగా సేవలందిస్తూ ప్రజా మన్ననలు పొందేలా ముందుకు సాగాలన్నారు. పెరిగిపోతున్న వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి వాటి నియంత్రణ కోసం అన్ని రకాల చర్యలు తీసుకుంటూ శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ లేకుండా పని చేయాలన్నారు. ముఖ్యంగా నిఘా వ్యవస్థకు ప్రధాన సంపత్తిగా మారిన సిసి టీవీల వల్ల భద్రతా ప్రమాణాలు పెరుగుతున్న క్రమంలో నేను సైతం, కమ్యూనిటీ పోలీసింగ్‌లో సిసి కెమెరాల ఏర్పాటును మరింత ప్రోత్సహించే విధంగా అన్ని జిల్లాల అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. నేరం చేసే వాడికి శిక్ష పడాలి. నేరం చేయని వారికి రక్షణగా ఉండాలనే లక్ష్యంతో సాంకేతికపరమైన సంస్కరణలు తీసుకరావాలని తద్వారా మంచి ఫలితాలు, సమర్థ సేవలు ప్రజలకు అందాలన్న సంకల్పం పోలీస్‌శాఖ లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఫోక్సో కేసుల్లో విచారణ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం అవసరమైన అన్ని రకాల రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించడం, అన్ని ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు సంబంధిత శాఖలు, ప్రజలను సమన్వయం చేస్తూ వాటిని అధిగమించేలా ముందుకు సాగాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ పోలీస్‌శాఖ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఫంక్షనల్ వర్టికల్ అమలుపై క్షేత్రస్థాయిలో దృష్టి సారించి ఉత్తమ ఫలితాలు రాబట్టాలని అధికారులకు డిజిపి ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రొబేషనరీ ఐపిఎస్ శేషాద్రిని రెడ్డి, అడిషనల్ ఎస్పి కె.ఆర్.కె. ప్రసాద్‌రావు, నల్లగొండ డిఎస్పి నరసింహారెడ్డి, దేవరకొండ డిఎస్పి నాగేశ్వర్‌రావు, డిసిఆర్‌బి, డిఎస్పి రమేషన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణపై అధికారులు చర్యలు తీసుకోవాలి




-తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సైదులు

**మిర్యాలగూడ క్రైం, జూన్ 27 ప్రభాతవార్త :** ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణపై స్పష్టత లేకపోవడంతో వారి ఇష్టారాజ్యంగా అధిక ఫీజుల్ని దండుకుంటున్నారని తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ సైదులు అన్నారు. మంగళవారం ఆయన అధ్వర్యంలో విద్యార్థుల సమస్యలపై ఆర్డీఓ కార్యాలయం ముట్టడి చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారుల నియంత్రణ లేకపోవడంతో ప్రైవేట్ పాఠశాలలు, కార్పొరేట్ స్థాయిలో రకరకాల పేర్లతో వేలాది రూపాయలను ఫీజుల రూపంలో అక్రమంగా వసూలు చేస్తున్నారన్నారు. విద్యాహక్కు చట్టాన్ని కాలరాసి ఆయా పాఠశాలలో కనీస వసతులు లేకపోవడం, ఫిట్‌నెస్ లేని బస్సులను వినియోగించడంతో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారన్నారు. అనంతరం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మాజీ టిడిపి అధ్యక్షులు రావిరాల నాగేందర్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా నాయకులు రమేష్‌నాయక్, నవీన్, రఘు, వెంకటేశ్వర్లు, రాజు, రాజేష్, రమేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌టిసి డిపోలో రక్తదాన శిబిరం

*కోదాడ టౌన్, జూన్ 27 ప్రభాతవార్త*



టిఎస్‌ఆర్‌టిసి డిపో మేనేజింగ్ డైరెక్టర్ వి. సజ్జనార్ ఆదేశానుసారం అన్ని డిపో యూనిట్లలో మెగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు. అందులో భాగంగా మంగళవారం కోదాడ ఆర్‌టిసి డిపోలో రెడ్‌క్రాస్ సూర్యాపేట వారి సహకారంతో ఇంచార్జి డిపో మేనేజర్ సురేందర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో 28 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ బి. సైదులు, రెడ్‌క్రాస్ సొసైటీ సిబ్బంది, ఆర్‌టిసి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కల్వర్టు నిర్మాణంతో తొలగిన ఇక్కట్లు

*నడిగూడెం, జూన్ 27 ప్రభాతవార్త*



మండలంలోని రామాపురం 13-బి కొమరబండ మేజర్ కాలువపై నిర్మించిన కల్వర్టు పూర్తవడంతో రాకపోకలకు ఇబ్బంది తొలగింది. ప్రధాన రహదారిపై ఉన్న కల్వర్టు దెబ్బతిన్నది. రాకపోకలకు ప్రమాదకరంగా మారింది. కల్వర్టుకు ఇరువైపులా ఇనుప తడకలు కూడా విరిగిపోవడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. గ్రామస్తుల విన్నపం మేరకు నిధులు మంజూరు చేయడంతో కొత్తగా కల్వర్టును నిర్మించారు. దీంతో రాకపోకలకు సౌకర్యం ఏర్పడింది. ఈ కల్వర్టు గుండా నిత్యం ఎన్నో గ్రామాలకు వాహనాలు ప్రయాణిస్తుంటాయి. భారీ వాహనాలు సైతం కల్వర్టు వద్ద వెళ్లలేని పరిస్థితి నెలకొంది. కొత్తగా కల్వర్టు నిర్మించడంతో భారీ వాహనాల రాకపోకలకు సైతం ఇబ్బందులు తొలిగాయి. ఏళ్ల తరబడి కల్వర్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ప్రజలు, నాయకులు విన్నవించారు. పలుమార్లు ఆందోళనలు కూడా చేపట్టారు. ఎట్టకేలకు నిర్మాణం పూర్తవడంతో రాకపోకలకు సౌకర్యం కలిగింది.

## అధ్వాన్న రహదారితో అవస్థలు

*నడిగూడెం, జూన్ 27 ప్రభాతవార్త*



మండలంలోని రామాపురం గ్రామంలో డంపింగ్ యార్డుకు వెళ్లే రహదారి అధ్వాన్నంగా తయారవడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. గుంతలతో నిండిపోయింది. వర్షాకాలంలో గుంతల్లో నీరు చేరి బురదమయంగా మారి ప్రయాణం ప్రాణాంతకంగా మారింది. నిత్యం ఈ రహదారి గుండా ఎంతో మంది వ్యవసాయ పొలాలకు వెళ్లి వస్తుంటారు. గ్రామపంచాయితీ సిబ్బంది తడి, పొడి చెత్తను ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యార్డుకు తరలిస్తుంటారు. ఈ క్రమంలో రోడ్డు అధ్వాన్నంగా తయారవడంతో ఇబ్బందిగా మారింది. పాదచారులు సైతం నడిచి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. బిటి రోడ్డు నిర్మాణం చేపట్టాలని పలుమార్లు విన్నవించినప్పటికీ నిధులు మంజూరు కాలేదు. అంతే కాకుండా వ్యవసాయ బావుల వద్ద మోటార్లను రైతులు ఏర్పాటు చేసుకున్నారు. నిత్యం మోటార్ల వద్దకు వెళ్లి రావాలంటే నానా అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి నిధులు మంజూరు చేసి రోడ్డు మరమ్మత్తులు జరిపించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# పడకేసిన పారిశుద్యం - పట్టించుకోని పాలకులు

*మునగాల, జూన్ 27 ప్రభాతవార్త*

పల్లె సీమలే దేశానికి పట్టుగొమ్మలని, గ్రామాలభివృద్దే దేశాభివృద్ధిగా ప్రజాప్రతినిధులు, అధికారులు చెబుతుంటారు. అటువంటి గ్రామాలు నేడు పారిశుద్య లోపంతో కొట్టుమిట్టాడు తున్నాయి. గ్రామాల్లో ఎక్కడపడితే అక్కడ చెత్తకుప్పలు, మండలంలోని ఆయా గ్రామాల శివారుల్లో పెంట కుప్పలు దర్శనమిస్తున్నాయి. మురుగు కాలువల్లో పూడిక పేరుకుపోతుంది. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి నిధులు వెచ్చించి అంతర్గత రోడ్లను సీసీ రోడ్లుగా నిర్మిస్తున్నప్పటికీ చాలా వరకు గ్రామాల్లో సీసీ రోడ్ల వెంబడి డ్రైనేజిల నిర్మించకపోవడంతో గృహావసరాలకు వినియోగించిన వ్యర్థపు నీరు వీధుల వెంట నిలిచిపోతుంది. గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో చిరు వ్యాపారులు తమ వ్యాపారాలను నిర్వహించుకుంటున్న క్రమంలో



పడేసిన వ్యర్థాలు, చెత్తను ఎప్పటికప్పుడు శుభ్రం చేయకపోవడంతో చెత్త పేరుకుపోతుంది. పారిశుద్య కార్మికులు తడి, పొడి చెత్తను ఎప్పటికప్పుడు వేర్వేరుగా సేకరించాల్సి ఉండగా సిబ్బంది కొరత, అదనపు పని భారం కారణంగా చెత్త సేకరణలో జాప్యం జరుగుతుంది. దీంతో చెత్త పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతుంది. వర్షాకాలం సీజన్ ప్రారంభం కావడంతో పారిశుద్యం లోపించి సీజనల్ వ్యాధులు, విషజ్వరాలు ప్రబలే అవకాశం ఉందని పలువురు ప్రజలు ఆందోళన చెందుతున్నారు. చాలా గ్రామాల్లో మురుగు కాలువలు పూడిక తీయడం లేదని దీంతో కాలువలు పూడిపోయి మురుగు నీరు నిలిచి దుర్గంధం వెదజల్లుతుందని, దోమలు వృద్ధి చెంది ప్రజలు రాత్రి వేళల్లో నానా అవస్థలు పడుతున్నారు. ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు, కంప చెట్లు ఏపుగా పెరిగి పరిస్థితి ఇబ్బందిగా మారిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి పరిసరాలను శుభ్రం చేసి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తీర్చాలని పలువురు కోరుతున్నారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తక వ్యాపారం

*మునగాల, జూన్ 27 ప్రభాతవార్త*

పాఠశాలల్లో పుస్తకాల వ్యాపారం చేస్తున్న సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలల్లో పోటీతత్వం నెలకొనడంతో గతంలో అన్ని పాఠశాలల పోటీతత్వానికి అలవాటుపడి ఉచిత రాయితీలు పెట్టిన విద్యా సంస్థలు ఒక్కసారిగా పుస్తక వ్యాపారంతో వృద్ధి చెందుతున్నారు. నర్సరీ నుండి 10వ తరగతి వరకు ఉన్న పాఠశాలల్లో పుస్తకాలు ఉంటే సక్రమంగా డబ్బులు చెల్లించరని వారికి సంబంధించిన వారితో వ్యాపారం చేయిస్తూ ఆయా పాఠశాలల పుస్తకాలు అక్కడ దొరుకుతాయని చెప్పడంతో విద్యార్థుల తల్లిదండ్రులు వారు సూచించిన దుకాణాల్లోనే పుస్తకాలు తీసుకోవడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో నర్సరీ నుండి పుస్తకాల ధరలు భారీగా ఉండడంతో విద్యార్థులు తల్లిదండ్రులు తీసుకువచ్చిన డబ్బులకు రెండు, మూడు పుస్తకాలు కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నర్సరీ పుస్తకాలు రూ. 500 నుండి 1000 వరకు ఉంటుంది. ఎల్‌కెజి, యుకెజి పుస్తకాలు రూ. 2 వేలు, 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు రూ. 3 వేల నుండి 5 వేల వరకు ఉండడంతో విద్యార్థుల తల్లి దండ్రులు లబోదిబో మంటున్నారు. పాఠశాలల యాజమాన్యాలు ఫీజులో రాయితీ కల్పించి పుస్తకాలపై వ్యాపారం చేస్తూ తమదైన శైలిలో పాఠశాలలను నడిపిస్తున్నారు. పుస్తకాలు కొనుగోలు చేసే విషయంలో రాయితీ లేకపోగా ఎమ్మార్పీ ధరలకు విక్రయిస్తున్నట్లు తెలుస్తుంది. ఇదేమిటని ప్రశ్నిస్తే తమ చేతిలో ఏమీ లేదని, స్కూల్ యాజమాన్యాలతో మాట్లాడాలని చేతులు దులుపుకుంటున్నారు. ప్రశ్నించిన వారు సైతం పాఠశాలలో విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తారని ఆలోచనతో చేసేదేమీ లేక మిన్నకుండిపోతూ పుస్తకాలు చెప్పిన ధరలకే పుస్తకాలను కొనుగోలు చేస్తున్నారు. ఫీజు రాయితీలో కాస్త పుస్తకాల ధరల్లో కలపడంతో విద్యార్థుల తల్లిదండ్రులకు చదువు భారంగా మారింది. ఇప్పటికైనా సంబంధిత విద్యాశాఖ అధికారులు పుస్తకాల అమ్మకాలపై చర్యలు తీసుకోవాలని పలువురు విద్యార్థుల తల్లి దండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## పీవైఎల్ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

*కోదాడ టౌన్, జూన్ 27 ప్రభాతవార్త*



ప్రగతిశీల యువజన సంఘం(పీవైఎల్) రాష్ట్ర 8వ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం స్థానిక లాల్‌బంగ్లాలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి. రవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసపూరితమైన వాగ్దానాలు చేసి నేడు రాజ్యమేలుతుందన్నారు. నిరుద్యోగులకు ఇస్తానన్న నిరుద్యోగ భృతి అమలు చేయలేదని, ఉద్యోగ నోటిఫికేషను లేక నిరుద్యోగులు అభాసుపాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న నిరుద్యోగ వ్యతిరేక విధానాలపై యువకులు ఐక్యమై రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. రాష్ట్ర 8వ మహాసభలు జూలై 4, 5వ తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలో జరుగుతున్నాయన్నారు. ఈ మహాసభలలో భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకుని గత ఉద్యమాలను సమీక్షించుకోవడం జరుగుతుందన్నారకు. ఈ మహాసభలకు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ నాయకులు అనంతరామయ్య, సురేష్, సైదా, రాజు, మహేష్, రాజేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయస్వామి దేవాలయంలో అన్నదానం

*కోదాడ రూరల్, జూన్ 27 ప్రభాతవార్త*

పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో కొలువై ఉన్న అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండే స్వామి వారికి పంచామృతాభిషేకాలు, ఆకుపూజ, పుష్పాలంకరణ వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు కన్నుల పండుగగా నిర్వహించారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు, అన్నదాతల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, కార్యదర్శి కోట తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, దాతలు పొన్నం యేసు రామానుజమ్మ, గన్నవరపు వెంకటేశ్వర్లు వాణి, పాలకి సురేష్ జ్ఞాపకార్థం నిర్మల, వనమా వెంకటేశ్వర్లు, సుధారాణి, ఎలిజాల ప్రదీప్, గీత, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ, ఒరుగంటి కృష్ణమూర్తి, వీరేపల్లి రామారావు, పెద్ది శేషు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

నాంపల్లి, జూన్ 27 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై కేంద్ర కార్మికులు సంఘాలు చేస్తున్న పోరాటంలో కార్మిక వర్గ ం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. సిఐటియు మండల జనరల్ బాడీ సమావేశం మంగళవారం మండల కేంద్రంలో కోరె లలిత అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత ్వం నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మికుల హక్కులను కాలరాస్తుందని విమరి ్శంచారు. 1948 కనీస వేతనాల చట్టం ప్రకారం రూ. 26 వేలు కనీస వేతనం అందజేయాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకం, కార్మిక హక్కులపై దాడి, అధిక ధరలు, నిరుద్యోగం, ప్రజలందరి సమస్యలపై 11 కేంద్ర కార్మిక సంఘాలు ఆగస్టు నెలలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలన్నింటిని వెంటనే నెరవేర్చాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక వర్గం పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధమవుతుందన్నారు. ఈ




సమావేశంలో ప్రజా నాట్యమండలి జిల్లా నాంపల్లి చంద్రమౌళి, వ్యకాస జిల్లా నాయకులు కొమ్ము లక్ష్మయ్య, వివిధ యూనియన్ల నాయకులు ఎస్‌కె సైదా, రెడ్డిమళ్ల గోవిందరాజు, గాదపాక మరియమ్మ, పగిళ్ల నరేష్, సునీత, ఎదుల కవిత, కె. శ్రీకాంత్, వంగూరి యాదయ్య, మల్లీశ్వరి, ఎల్లయ్య, సైదమ్మ, లక్ష్మమ్మ, సులోచన, సుజాత, భిక్షవమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆకుపచ్చని భారతదేశంగా తీర్చిదిద్దుదార్ ఆశుతోష్ పాండే

### పర్యావరణ పరిరక్షణ అందరి భాధ్యత

కోదాడ రూరల్, జూన్ 27 ప్రభాతవార్త

పచ్చదనంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని, ప్రతి పౌరుడు పచ్చదనం కోసం తన వంతు భాధ్యత నిర్వహించాలని ప్రకృతి ప్రేమికుడు అశుతోష్ పాండే పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణకు దేశవ్యాప్తంగా పాదయాత్ర చేస్తూ మంగళవారం కోదాడకు చేరుకున్నారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు అనుకూలమైన వాతావరణం కావాలంటే ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షిస్తూ మొక్కలను పెంచాలన్నారు. 4 డిసెంబర్, 2022న ఉత్తరప్రదేశ్ అయోధ్యలో ప్రారంభించిన పాదయాత్ర నేటికీ 4600 కిలోమీటర్లు పూర్తి చేసుకుని కోదాడకు



చేరుకున్నాడు. దేశవ్యాప్తంగా పది వేల కిలోమీటర్లు కాలినడకన నడుచుకుంటూ వెళ్తూ ఆకుపచ్చని భారతదేశ నిర్మాణానికి ప్రాణవాయువు ఆక్సిజన్ విలువ మొక్కల ప్రాధాన్యాన్ని ప్రజలందరికీ తెలియజేస్తూ ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రకృతిని కాపాడితేనే మానవ మనుగడ సాధ్యమవుతుందని, భావిభారత పౌరులకు పచ్చదనాన్ని అందించడం కోసమే తాను ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. రూ. 90 వేల జీతం కలిగిన ఉద్యోగాన్ని వదిలి పర్యావరణ పరిరక్షణకు తాను చేస్తున్న ఈ పాదయాత్రతో ప్రజల్లో ముఖ్యంగా యువతలో తప్పక మార్పు వస్తుందని ఆశిసు ్తన్నట్లు తెలిపారు.

## క్విజ్ పోటీలో మండల విద్యార్థుల ప్రతిభ

నిడమనూరు, జూన్ 27 ప్రభాతవార్త




మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రిజర్ ్వ బ్యాంకు ఆఫ్ ఇండియా వారు నిడమనూరు, త్రిపురారం మండలాల స్థాయిలోని 17 ప్రభుత్వ పాఠశాలలకు ఫైనాన్షియల్ లిటరసీ అనే అంశంపై మంగళవారం కి ్వజ్ పోటీని నిర్వహించగా రెండు మండలాల నుండి 10 పాఠశాలలు పాల్గొన్నాయి. ఈ పోటీలో ప్రథమ బహుమతి నిడమనూరు ప్రభుత్వ పాఠశాల, ది ్వతీయ బహుమతి నిడమనూరు కెజిబివి పాఠశాల, తృతీయ బహుమతి నిడమనూరు మండల పరిధిలోని రాజన్నగూడెం ప్రభుత్వ పాఠశాలలు గెలుపొందాయి. ప్రథమ బహుమతి సాధించిన పాఠశాలకు రూ. 5 వేలు నగదు, ద్వితీయ, తృతీయ బహుమతి సాధించిన పాఠశాలలకు రూ. 4 వేలు, రూ. 3 వేలు నగదు బహుమతులను అందజేశారు. అదే విధంగా పోటీలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి రూ. 250 నగదుతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నరి ్సరెడ్డి, సైదా, కోఆపరేటివ్ బ్యాంకు నోడల్ ఆఫీసర్ పల్లవి, ఎస్‌బిఐ ఆఫీసర్, వివిధ పాఠశాలల గైడ్ టీచర్లు పాల్గొన్నారు.

## గ్రామాల్లో బిజెపికి పెరిగిన ఆదరణ

నడిగూడెం, జూన్ 27 ప్రభాతవార్త

మహాజన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలో బిజెపి నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఇళ్ల గోడలకు స్టిక్కర్లు అంటించారు. గ్రామీణ ప్రాంతాల్లో బిజెపికి ఆదరణ పెరిగిందని నాయకులు పేర్కొన్నారు. జరగబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయిందన్నారు. అర్హులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అందలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు దున్నా సతీష్, నాయకులు లతీఫ్, నాగరాజు, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ ఇళ్లు నిర్మించి ఇవ్వాలి

కనగల్, జూన్ 27 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత ్వం గత పది సంవత్సరాలుగా ఇంటి స్థలాలు ఇవ్వలేదని, ఇప్పటికైనా అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ. 10 లక్షలు ఇవ్వాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ప్రభుత ్వం సేకరించిన ఇంటి స్థలాలు పల్లె ప్రకృతి వనాలు, స్మశానవాటిక, రైతు వేదికల పేరిట లాక్కున్నారన్నారు. ప్రభుత్వం భూమి కొనుగోలు ద్వారా సేకరించి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలం ఇవ్వాలన్నారు. మండలంలో భూములు సేకరించాలని, గ్రామాల్లో మిగులు ఉన్న భూములను వెంటనే పంపిణీ చేయాలన్నారు. జూలై 3వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మహ్మద్ అక్రమ్, ఎండి సుల్తానా, రాంబాబు, సాయమ్మ, సమ్రీన్, రాధిక, ధనలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులకు దైద రవీందర్ పరామర్శ

చిట్యాల రూరల్, జూన్ 27 ప్రభాతవార్త

చిట్యాల మండలంలోని తాళ్లవెల్లంల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చికిలంమెట్ల సైదులు, గ్రామశాఖ ఉపాధ్యక్షుడు షేక్ సలీంలు ఇటీవల అనారోగ్యంతో భాదపడుతూ ఓ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. మంగళవారం టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి దైద రవీందర్ భాదితులను వేర్వేరుగా పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సలహాలు తీసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఒక్కొక్కరికి రూ. 5 వేల చొప్పున నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, మాజీ సింగిల్‌విండో చైర్మన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు జోగు చంద్రమౌళి, శివ పెద్దులు, దొడ్డి ముత్తయ్య, మహేష్, కోటేష్, వినయ్, విష్ణువర్ధన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో బిజెపికి పెరిగిన ఆదరణ

నడిగూడెం, జూన్ 27 ప్రభాతవార్త

మహాజన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలో బిజెపి నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఇళ్ల గోడలకు స్టిక్కర్లు అంటించారు. గ్రామీణ ప్రాంతాల్లో బిజెపికి ఆదరణ పెరిగిందని నాయకులు పేర్కొన్నారు. జరగబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయిందన్నారు. అర్హులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అందలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు దున్నా సతీష్, నాయకులు లతీఫ్, నాగరాజు, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

చిట్యాల, జూన్ 27 ప్రభాతవార్త

వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వయోవృద్ధుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు పామనుగుల్ల అచ్చాలు అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని మున్సిపల్ జరిగిన ఆ సంఘ సమా వేశానికి ఆయన హాజరై మట్లాడారు. రాష్ట్రంలో 60 సంవత్సరాలు పై బడిన వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వ ం ప్రత్యేక చట్టాలు అమలు చేయాలని కోరారు. వయోవృద్ధుల సంక్షేమం కోసం వారి వారసుల ఆదా యం నుండి ప్రతి నెల రూ. 5 వేలు వీరికి వచ్చేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అధికారి నాగిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వయోవృద్ధులు ముత్తులింగం, కంచర్ల శంకర్‌రెడ్డి, వడ్డేపల్లి ఎల్లయ్య, సత్తయ్య, ఆరూరి పెంటయ్య, ఎండి జహంగీర్, భిక్షపతి, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల సంక్షేమ భవనానికి స్థలం కేటాయించాలని వినతి

చిట్యాల, జూన్ 27 ప్రభాతవార్త

వయోవృద్ధుల సంక్షేమ భవన్ ఏర్పాటుకు భూమిని కేటాయించాలని కోరుతూ మంగళవారం వయోవృద్ధుల సంక్షేమ మండల శాఖ ఆధ్వర్యంలో తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. వయోవృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో వయోవృద్ధులు ముత్తులింగం, కంచర్ల శంకర్‌రెడ్డి, వడ్డేపల్లి ఎల్లయ్య, సత్తయ్య, ఆరూరి పెంటయ్య, ఎండి జహంగీర్, భిక్షపతి, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన సెక్టోరియల్ అధికారి

చిట్యాల, జూన్ 27 ప్రభాతవార్త

బడిబాట, పఠనోత ్సవం కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం మండల పరిధిలోని ముత్యాలమ్మగూడెం ప్రాథమిక పాఠశాల, భవిత కేంద్రాన్ని సెక్టోరియల్ అధికారి-1 రావిరాల వీరేంద్రకుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను పఠనం చేయించారు. విద్యార్థులకు ఎలాంటి సందేహాలు వచ్చినా వెంటనే ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలన్నారు. విద్యార్థులు ఆడుతూ పాడుతూ నేర్చుకోవాలని తెలియజేశారు. పాఠశాలల్లో నిర్వహిస్తున్న బడిబాట, పఠనోత్సవం, ఎఫ్‌ఎల్‌ఎన్ కార్యక్రమాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. భవిత కేంద్రంలో విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ పిల్లలను నిత్యం కేంద్రానికి తీసుకువస్తే ఖచ్చితంగా మంచి మార్పు వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు స్లీవమ్మ, ఉపాధ్యాయులు బాదం భిక్షపతి, విజయలక్ష్మి, వనజ, భవిత ఉపాధ్యాయులు బోయ శ్రీనివాసులు, ఆవుల గీత, సిఆర్‌పి జయకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

చిట్యాల, జూన్ 27 ప్రభాతవార్త

మహిళా సంఘాల సభ్యులకు ప్రభుత్వం అందించే సబ్సిడీ రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మెప్మా పిడి కరుణాకర్ పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన పట్టణ మహిళా సమైక్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మహిళా సంఘాలకు బ్యాంకు రుణాలు, వ్యక్తిగత రుణాలు ఇప్పించడం జరుగుతుందన్నారు. మహిళా సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలతో ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పాటు తీసుకున్న రుణాలను వాయిదా పద్ద తిలో క్రమం తప్పకుండా బ్యాంకులకు చెల్లించాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ రామ్‌దుర్గారెడ్డి, డిఎంసీ శివాజి, టీఎంసి సరిత, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రోజా, శ్రీనివాస్, ఎస్‌ఎల్‌ఎఫ్ ఆర్‌పిలు, ఎస్‌ఎల్‌ఎఫ్ ఈసీ మె ంబర్లు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## త్రాగునీటి అవసరాల కోసం బోరు వేయించిన ఎంపిపి మంచికంటి వెంకటేశ్వర్లు


గుర్రంపోడు, జూన్27, ప్రభాతవార్త:



ఎమ్మెల్యే నోముల భగత్ సహకారంతో పార్లపల్లి గ్రామంలో ప్రజల త్రాగునీరు అవసరాల కోసం ఎంపిపిల ఫోరం జిల్లా అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు బోర్ వేయించారు. గుర్రంపోడ్ మండలం మక్కపల్లి గ్రామ పరిధిలోని పార్లపల్లిలో గ్రామ ప్రజలకు త్రాగునీటి అవసరాలకు ఇబ్బంది కాకూడదని నాగార్జునసాగర్ శాసన సభ్యులు భగత్ ఆదేశాలను అనుసారం బోరు వేయించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజ్జల చెన్నారెడ్డి, సర్పంచ్ బాల్‌రెడ్డి, మేదరి బిక్షమయ్య, ఆకనబోయిన లింగయ్య, బొమ్ము చెన్నయ్య, గడ్డిల వెంకటయ్య, ఆకనబోయిన మారయ్య, ఎం. శ్రీను, చిరంజీవి, వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సిఎస్‌సి హెల్త్‌కేర్ సెంటర్ ద్వారా ఉచిత వైద్యపరీక్షలు

హుజూర్‌నగర్‌రూరల్ జూన్ 27 ప్రభాతవార్త



మండలంలోని శ్రీనివాసపుర ం గ్రామంలో భవన నిర్మాణ కార్మికులు లేబర్‌కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా 50కిపైగా వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర ్పంచ్ రమ్య నాగరాజు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం కార్మికులకు ఉచితంగా వైద్యపరీక్షలు చేయించడం మంచిదని కొనియాడారు. ఎమ్మెలే ్య శానంపూడి సైదిరెడ్డి సహకారంతో గ్రామంలో ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించారన్నారు. ముందస్తుగా వైద్యపరీక్షలు చేయించుకొని ఏదైనా ఆరోగ్య సమస్య వస్తే దానికి తగిన మందులు వాడాలని సూచించారు. తదనంతరం కార్మికులు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఈ కార ్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ శ్రావణ్ కుమార్, క్యాంప్ కోఆర్డినేటర్ నజీర్‌ఖాన్, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్ అధారిటీ ఆఫ్ ఇండియా(ఎస్ఏఐ) అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఎంపిక

హుజూర్‌నగర్‌రూరల్ జూన్ 27 ప్రభాతవార్త



మండల పరిధిలోని కరక్కాయలగూడెం గ్రామానికి చెందిన దొంగరి లక్ష్మణ్ స్పోర్ట్ అధారిటి ఆఫ్ ఇండియా (ఎస్ఏ ఐ) అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఎంపికయ్యారు. గ్రామ మాజీ సర్పంచ్, మాజీ వ్యవసాయ కమిటి వైస్ చైర్మన్, టిపిసిసి అధికార ప్రతినిధి అయిన దొంగరి వెంకటేశ్వర్లు చిన్న కుమారుడు 2022లో జరిగిన యూపిఎస్‌సి పరీక్ష ద్వారా నియామకం జరిగిందన్నారు. ఈ సందర్భంగా దొంగరి లక్ష్మణ్‌కు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, ఈడ్పుగంటి సుబ్బారావులు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## పలువురిని పరామర్శించిన మాజి ఎమ్మెల్యే

నార్కట్‌పల్లి, జూన్ 27 ప్రభాతవార్త



సోమవారం ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన నార్కట్‌పల్లి పట్టణ వాసులు యేళ్ళ శివ కుటుంబ సభ్యులను మాజి శాసన సభ్యులు వేముల వీరేశం మంగళవారం పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపి పరామర్శించారు. పట్టణానికి చెందిన ప్రజ్ఞాపురం శ్రీలక్ష్మి ఇటీవలి రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసకుంటున్న విషయం తెలిసుకున్న ఆయన వారి నివసానికి వెళ్ళి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మట్టిపల్లి శ్రీనివాస్, వేముల నర్సింహ్మా, గడ్డం పశుపతి, తదితరులు ఉన్నారు.

## రమణ మృతి పట్ల సంతాపం తెలిపిన ఎంపిపి

నార్కట్‌పల్లి, జూన్ 27 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి -అద్దంకి రహదారిపై చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పయిన మండలంలోని తిరుమల గిరి గ్రామానికి చెందిన బొడ్డు విజయ్ కుమార భార్య బొడ్డు రమణ మృతి పట్ల నార్కట్‌పల్లి మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. మంగళవారం ఆమె పార్ధివ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. తన ప్రగాఢ సాను భూతిని తెలుసుతూ రూ.10,000 ఆర్ధిక సహాయాన్ని అంద జేశారు. .ఆయన వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు.

## స్వామి వారి హుండీ ఆదాయం 9.7 లక్షలు

నార్కట్‌పల్లి, జూన్ 27 ప్రభాతవార్త



ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో భక్తులు స్వామి అమ్మవార్లకు సమర్పించిన కానుకల హుండీలను మంగళవారం స్వామి వారి మహామండపంలో నల్లగొండ దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనరు కే.మహేంద్రకుమార్, ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.నవీన్ , దేవాదాయ శాఖ నల్లగొండ డివిజన్ పరిశీలకురాలు ఎమ్ .వెంకటలక్ష్మిల పర్యవేక్షణలో నిర్వహించారు. గత 90 రోజులకు గాను స్వామి అమ్మవార్ల హుండీల ఆదాయం రూ.832,820/- మరియు అన్నదాన హుండీ ఆదాయం రూ.66080/-లు వచ్చాయని ఆలయ కార్యనిర్వహణాధికారి తెలిపారు. కార్యక్రమంలో తిరుపతి రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నందిగామ శ్రీ దుర్గ శివసాయి సేవా సమితి సభ్యులు, బ్యాంక్ ఆఫ్ బరోడా నార్కట్‌పల్లి బ్రాంచి సిబ్బంది మరియు దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూనిర్వాసితులకు చెక్కుల పంపిణీ

నార్కట్‌పల్లి, జూన్ 27 ప్రభాతవార్త



ఉదయసముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కాలువ తవ్వకాల్లో భూములు కోల్పోయిన మండలంలోని ఔరవాణి మరియు తిరుమలగిరి గ్రామాలకు చెందిన 13 మంది రైతులకు మంగళవారం తహవిల్దార్ మరియు నాయబ్ తహశిల్దార్‌ల ఆధ్వర్యంలో స్థానిక తహశిల్దార్ కార్యాలయంలో చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్ఐ, వీఆర్ఏలు రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన ఘనత టీఆర్ఎస్ పార్టీదే

సూర్యాపేట, జూన్ 27, ప్రభాతవార్త:

పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత బీఆర్ఎస్ పార్టీదే అని జిల్లా బీఆర్ఎస్ నాయకులు గండూరి కృపాకర్ అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 351 రోజులుగా రోగులకు, రోగుల బంధువులకు అందిస్తున్న అల్పాహార కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ హాస్పిటల్లో కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందుతున్నందున, రోగుల సంఖ్య పెరిగిందని, రోగులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోనే అల్పాహారం పంపిణీ చేయడం సరైనదని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీస రెడ్డి తెలపడంతో వారి సూచనల మేరకు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం అందజేస్తున్నట్లు తెలిపారు. 2014 ముందు ఆ తర్వాత జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు పట్టం కట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాదికారి రాచకొండ శ్రీనివాస్, శ్రీ అయ్యప్పస్వామి, దేవాలయం ప్రధాన కార్యదర్శి పైడిమరి కేశవులు, నామ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



## శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలి: సిఐ రాఘవేందర్

మిర్యాలగూడ క్రైం, జూన్ 27 ప్రభాతవార్త



ఈనెల 29న బక్రీద్ పండుగను ముస్లీంలు శాంతియుతంగా జరుపుకోవాలని మిర్యాలగూడ ఒన్‌టౌన్ సిఐ రాఘవేందర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో మిర్యాలగూడ పట్టణానికి చెందిన ముస్లీం మత పెద్దలతో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం అయన మాట్లాడుతూ గురువారం హిందువులకు తొలి ఏకాదశి, ముస్లీంలకు బక్రీద్ పర్వదినం కలిసి వచ్చినందున స్నేహపూర్వక వాతావరణంలో పండుగలు నిర్వహించుకోవాలని కోరారు. మతసామరస్యం దెబ్బతీసే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టూటౌన్ సిఐ నర్సింహ్మారావు, ఎస్ఐలు కృష్ణయ్య, శ్రీనునాయక్, సైదిరెడ్డి, శివతేజ తదితరులు పాల్గొన్నారు.

# అనుమమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

## ..కొట్టి చంపారని కుటుంబ సభ్యుల ఆరోపణ

*దేవరకొండ,27జూన్,ప్రభాతవార్త:*



పట్టణ శివారులోని శేరిపల్లి రోడ్డులోని మిషన్ కాంపౌండ్ చర్చి సమీపంలో పులిజాల రఘురాములు(36)అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. పోలీసులు,కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని పాత రామాలయం ప్రాంతంలో నివసిస్తున్న పులిజాల రఘురాములు విష్ణు కాంప్లెక్స్ లో సెంట్రల్ కిడ్స్ వేర్ రెడీమేడ్ షాప్ నడుపుతూ, సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద దస్తావేజు రైటర్‌గా చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం ఎప్పటిలాగే తన పనులు ముగించుకుని ఇంటికి వెళ్లాడు. అదేరాత్రి 8:30 నిముషాలకు ఇప్పుడే వస్తానని భార్య శ్రీలక్ష్మికి చెప్పి ఇంటి నుండి బయటకు వెళ్లి,ఎంతకూ తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఫోన్ చేసినా అందుబాటులోకి రాలేదు.బంధువులు, స్నేహితుల ఇండ్లలో వెతికినా జాడలేదు. మంగళవారం ఉదయం రఘురాములు పట్టణ శివారులోని శేరిపల్లి రోడ్డులోని మిషన్ కాంపౌండ్ చర్చి సమీపంలో స్కూటీవద్ద పడి ఉండటాన్ని గమనించి స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న స్థానిక డీఎస్పీ మేక నాగశ్వర్‌రావు,సిఐ పందిరి పరుశురాం,ఎస్ఐ సతీష్‌లు కుటుంబ సభ్యులకు సమాచారం అందించి ఆధారాలు సేకరిస్తున్నారు. రఘురాములు ముఖంపై గాయాలను చూసిన కుటుంబ సభ్యులు, బంధువులు ఎవరో కొట్టి చంపారని అనుమానం వ్యక్తం చేశారు.మృతుడి తండ్రి పులిజాల చంద్రమౌళి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ నేపథ్యంలో క్లూస్‌టీం జాగిలాలతో ఆదారాలు సేకరిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ప్రైవేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజులను అరికట్టాలి

**.....సతీష్‌గౌడ్**

*దేవరకొండ,27జూన్,ప్రభాతవార్త:*



నియోజకవర్గంలో ప్రైవేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజుల వసూళ్లను అరికట్టేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బిసి పొలిటికల్ యువజన జెఏసి నల్లగొండ జిల్లా అధ్యక్షులు చింతపల్లి సతీష్‌గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం పట్టణంలోని బిసి సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక వసతులు కల్పించకుండా విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిసి పొలిటికల్ విద్యార్థి జెఏసి దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు సురకారపు సత్యం, మహేష్ యాదవ్, అంజి, సురేష్, నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ విద్యార్థులకు నగదు, ప్రశంసాపత్రం అందజేత

*మిర్యాలగూడ రూరల్, జూన్ 27 ప్రభాతవార్త*



అర్థిక అక్షరాస్యత అనే అంశంపై రిజ్వర్ బ్యాంక్ అఫ్ ఇండియా మిర్యాలగూడ మండలకేంద్రంలో నిర్వహించిన పోటీల్లో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు అక్షర, ఎస్‌కె ట్రైసన్ ప్రథమబహుమతి సాధించారు. ప్రథమ బహుమతి రూ.5వేలు నగదు, ప్రశంసాపత్రాన్ని నల్లగొండ జిల్లా నాబార్డ్ అధికారి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, కోల శ్రీనివాస్, బకాల్‌వాడ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు రహీం, గోపారపు రాజు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం

*మిర్యాలగూడ క్రైం, జూన్ 27 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన చిట్యాల ఉపేందర్(27) అదృశ్యమైనట్లు మిర్యా లగూడ టూటౌన్ పోలీసులు తెలిపారు. ఈనెల 19న ఇంటి నుంచి వెళ్లిన ఉపేందర్ ఇంత వరకు ఇంటికి రాలేదని, అ చూకీ తెలిసిన వారు సెల్: 9966198983, 9502481575లకు సమా చారం ఇవ్వాలని ఎస్ఐ వెంకటేశ్వర్లు కోరారు.

## తెలంగాణలో రానున్నది బిజెపి ప్రభుత్వమే

*చిట్యాల, జూన్ 27 ప్రభాతవార్త*

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేపూరి రవీందర్ మంగళవారం భువనగిరి మాజీ ఎంపి బూర నర్స య్యగౌడ్‌ను హైద్రాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపి బూర నర్స య్యగౌడ్, రవీందర్‌లు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి విజయం సాధించడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. నకిరేకల్ నియోజకవర్గంలో అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రధాని మోదీ తొమ్మిదేళ్ల పాలనలో చేపట్టిన పలు సంక్షేమ పథకాలను గురించి విస్తృత ప్రచారం చేస్తూ గ్రామాల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. నియోజకవర్గంలో అందరినీ కలుపుకుపోతూ ముందుకు సాగాలని, ప్రతి కార్యకర్తకు అండగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్దుడు, పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, బూత్ కమిటీ అధ్యక్షులు రావుల వెంకన్న, యువజన నాయకలు మర్రి హరీష్‌రెడ్డి, పాకాల దినేష్, అమరోజు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో టిఫిన్ సెంటర్ నిర్వాహకుడు మృతి

*చౌటుప్పల్, జూన్ 27 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో టిఫిన్ సెంటర్ నిర్వాహకుడు అనుమానాస్పద స్థితిలో మంగళవారం మృతి చెందాడు. మృతుని భార్య చంద్రకళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆడెపు శ్రీను(50) గత కొంత కాలంగా చౌటుప్పల్ పట్టణంలోని మంచికంటి కాంప్లెక్స్ వద్ద టిఫిన్ సెంటర్ నిర్వహించేవాడు. రోజు మాదిరిగానే మృతుడు రాత్రి సమయంలో మరుసటి రోజు టిఫిన్స్ కోసం పిండి, ఇతర పదార్థాలను గ్రాండ్ చేయించి రాత్రి ఇంటికి వెళ్లేవాడు. సోమవారం రాత్రి పొద్దుపోయేంత వరకు ఇంటికి రాకపోవడంతో భార్య చంద్రకళ ఫోన్ చేసినా స్పందించలేదు. నివాసం ఉంటున్న ఇరుగుపొరుడు వారిని తీసుకుని మృతుని భార్య టిఫిన్ సెంటర్ వద్దకు వచ్చి ఫోన్ చేస్తే షటర్ లోపల ఫోన్ రింగ్ కావడంతో అనుమానం వచ్చి వెనుక నుంచి చూసే సరికి డోర్ తెరిచి ఉండటంతో లోనికి వెళ్లారు. హోటల్‌లో నేలపై ఒంటిపై బట్టలే లేకుండా పడిపోయి ఉన్నాడు. కౌంటర్‌పై దుస్తులు, ఫోన్ ఉండటంతో గమనించి పరిశీలించగా అప్పటికే మృతి చెంది ఉన్నాడు. ఛాతినొప్పి రావడంతోనే మృతి చెందినట్లు మృతుని భార్య పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఆ మేరకు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని తరలించి కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు సిఐ దేవేందర్ తెలిపారు. కాగా ఒంటిపై దుస్తులు లేకుండా ఒంటరిగా పడి ఉండటంపై పట్టణ ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

*బీబీనగర్, జూన్ 27 ప్రభాతవార్త*



ముదిరాజ్ కులస్తులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి ని వెంటనే పదవి నుంచి తొలగించాలని ముదిరాజ్ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. కొండమడుగు గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ముదిరాజ్‌లపై అనుచిత వ్యాక్యలు చేసిన కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మకు మంగళవారం శవయాత్ర నిర్వహించి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కులం పైన అనుచిత వా ్యఖ్యలు చేయడం సరైంది కాదన్నారు. ముదిరాజ్‌లపై కక్ష సాధింపు చర్యలకు పూనుకుంటే భవిష్యత్తులు తగిన ముల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి బాషబోయిన పెంటయ్య ముదిరాజ్, కుల పెద్దలు పొన్న శ్రీనివాస్, మత్స్య శాఖ అధ్యక్షులు బోనగిరి బాలయ్య, మాజీ ఉప సర్పంచు కనకబోయిన గోపాల్, ఆరుముళ్ల జహంగీర్, పెంటబోయిన ఎట్ట య్య, పెంటబోయిన గోపాల్, బోనగిరి బాలనర్సింహా, కనకబోయిన రాజమల్లేశం, ఆరిగె వెంకటేశం, కుల పెద్దలు తదితరులున్నారు.

## చీటింగ్ కేసులో ప్రభుత్వ ఉపాధ్యాయురాలిపై కేసు నమోదు

*మిర్యాలగూడ క్రైం, జూన్ 27 ప్రభాతవార్త*

ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని మహిళను మోసగించిన ప్రభుత్వ ఉపాధ్యాయు రాలిపై మంగళవారం టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. సిఐ నర్సింహ్మారావు తెలిపిన వివరాల ప్రకారం..పట్టణంలోని బంగారు గడ్డకు చెందిన భార్గవి అనే యువతికి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తామని ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న మంగళ, పాండునాయక్‌లు నమ్మించారు. యువతి నుంచి రూ.2లక్షల నగదు తీసుకున్నారు. డబ్బులు ఇచ్చి నాలుగు నెలలు గడిచినప్పటికీ ఉద్యోగం ఇప్పించకపోవడంతో భార్గవి తనను మోసం చేశారని గ్రహించి టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు విచారించిన పోలీసులు మంగళ, పాండునాయక్‌లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## లయన్స క్లబ్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగుల పంపిణీ

*సంస్థాన్‌నారాయణపురం, జూన్ 27 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం ప్రభుత్వ జెడ్పీ ఉన్నత పాఠశాల బాలుర, బాలికల పాఠశాలల్లో లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ వారి సౌజన్యంతో సమకూర్చిన బ్యాగులను మంగళవారం సర్పంచు శికిలమెట్ల శ్రీహరి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతల సహకారాని ౖ సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు, ఉపాద్యాయులు తదితరులున్నారు.

# సబ్‌స్టేషన్ ముందు రైతుల ధర్నా

*తిరుమలగిరి 27 ప్రభాతవార్త*

వారం రోజుల నుండి తమ గ్రామానికి విద్యుత్ సరఫరా లేక తమ నారు మడులు ఎండిపోతున్నాయని మండలంలోని తొండ గ్రామానికి చెందిన రైతులు తిరుమలగిరిలోని విద్యుత్ సబ్ స్టేషన్ ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ తమ గ్రామంలో లైన్‌మెన్ ఉన్నప్పటికి విధులు సక్రమంగా నిర్వహించకుండా ప్రైవేట్‌గా మహేష్ అనే వ్యక్తిని అసిస్టెంట్‌గా పెట్టుకోని విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. ఈ నెల 21న ఎల్‌సి తీసుకోని పనిచేస్తున్న క్రమంలో ఎల్‌సి తిరిగి చెప్పకముందే సబ్ స్టేషన్ ఆపరేటర్ విద్యుత్ సరఫరా చేయడంతో ప్రమాదానికి గురై ప్రాణపాయస్థితి నుండి బయటపడ్డారని చెప్పారు. అప్పటి నుండి మా గ్రామానికి విద్యుత్ సరఫరా చేయకపోవడంతో



ఇటు రైతులు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని అన్నారు. విద్యుత్ అధికారులు విచారణ జరిపి సబ్ స్టేషన్ ఆపరేటర్ మరియు లైన్‌మెన్‌పై చర్యలు తీసుకోని విద్యుత్ సరఫరా సక్రమంగా అయ్యే విధంగా చర్యలు తీసుకోని విద్యుత్ షాక్‌కు గురైన మహేష్‌కు న్యాయం చేయాలని కోరారు. సంఘటన స్థలానికి విద్యుత్ ఏడి, ఏఈలు చేరుకోని వారు మాట్లాడుతూ ఏడి అరుణ్‌క్రాంతి మాట్లాడుతూ గ్రామాలలో విద్యుత్ సిబ్బంది తప్ప ప్రైవేట్ వ్యక్తులను పెట్టుకొని పని చేయించవద్దని ఏలాంటి ప్రమాదాలు జరిగిన పని చేయించిన వ్యక్తులే బాధ్యత వహించాలని ఆయన తెలిపారు. జరిగిన ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఏడి హామీతో రైతులు ఆందోళన విరమించారు. ఆయన వెంట ఏఈ వేణుగోపాల్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు బంగారి, యాదగిరి, నాగరాజు, లింగన్న, లింగయ్య, వెంకన్న, బాధితుని బంధువులు తదితరులు ఉన్నారు.

# రైతులకు రుణమాఫీ చేయాలంటు సిపిఐ ధర్నా

*గరిడేపల్లి, జూన్ 27 ప్రభాతవార్త*

రైతులకు లక్షరూపాయల రుణమాఫీ వడ్డీతో ప్రభుత్వమే చెల్లించి రైతులను ఆదుకోవాలని మండల సిపిఐ కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గరిడేపల్లి తహసిల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం సిపిఐ ఆధ్వ ర్యంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఎన్నికల సమయంలో రాష్ట్రప్రభుత్వం రైతులకు లక్షరూపాయలు రుణమాఫీ చేస్తానని హామి ఇచ్చి 5సంవత్సరాలు అవుతున్నా ఇప్పటివరకు అమలుకు నోచు కోలేదన్నారు. రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కోరారు. రైతులకు రుణమాఫితో పాటు ఎరువులు, విత్తనాలు ప్రభుత్వం ఉచితంగా అందించాలని కోరారు. రుణమాఫి అమలుచేయక పోవడంతో రైతులు బ్యాంకులో పొందిన




రుణాలను చెల్లించలేదని, దీంతో రైతులంతా మొండి బకాయిదారుల జాబితాలో చేరారని తెలిపారు.ప్రభుత్వం మాట నమ్మి రై తులు రుణాలు చెల్లించికపోవడంతో వడ్డీలు పెరిగి పోయాయని తెలిపారు. అసలు కంటె వడ్డీ రెట్టింపు అయ్యిందని దీనిని దృష్టిలో ఉంచుకుని రుణమాఫిని వడ్డీతో చెలి ంచాలని కోరారు. అధికారంలోకి వచ్చి 5సంవత్స రాలయినప్పటికి ఇప్పటివరకు రుణమాఫి చేయకపోవడంతో పాలకులకు రైతుల పాలిట ఉన్న కపట ప్రేమ అర్ధమవుతుందని తెలిపారు. రైతులకు పెట్టుబడులు పెరిగి వ్యవసాయం లాభ దాయకంగా లేకపోవడంతో ప్రభుత్వమే రైతులకు ఉచితంగా ఎరువులు, విత్తనాలు అందించా లన్నారు. అనంతరం తహసిల్దార్ కార్తీక్‌కు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు కడియాల అప్పయ్య, చేవ వెంకన్న, అంబటి గో విందరెడ్డి, షేక్ నభీసాబ్, తిరపయ్య, పోకల ఆంజనేయులు, వెంకటరెడ్డి, కాశయ్య తదితరులు పాల్గొన్నారు

# నాణ్యత ప్రమాణాలు లేకుండా డ్రైనేజీ, సిమెంట్ రోడ్ల నిర్మాణాలు

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 27 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలో సిమెంట్ రోడ్ల నిర్మాణాలు అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో గుత్తేదారులు తమ ఇష్టానుసారంగా డ్రైనేజీలు లేకుండా రోడ్డు నిర్మాణాలు చేయడం వలన వాహనదారులు, పరిసర ప్రాంతవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గుత్తేదారులు తమ ఇష్టానుసారంగా సిమెంట్ రోడ్డు నిర్మాణాలు చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. పట్టణం లోని వార్డులలో సిమెంట్ రోడ్డు పరిస్థితి దారుణంగా ఉంది. నాణ్యత లేకపోవడంతో రోడ్డు వేసిన రెండు, మూడు నెలలకే గుంతలు పడుతున్న పరిస్థితి. డ్రైనేజీలు లేకపోవడంతో వర్షం వస్తే సిమెంట్ రోడ్డుపైనే నీరు నిల్వ ఉంటుంది. లక్కవరం ప్రాంతంలో రోడ్డు నిర్మాణంలో శాస్త్రీయత లోపించడంతో ఆ పరిసర



ప్రాంత వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుమారు రూ. 3లక్షలతో నిర్మాణాన్ని చేపట్టారు. రోడ్డు నిర్మాణాన్ని ఒకవైపు ఎత్తుగా నిర్మించి మరోవైపు రోడ్డు నిర్మాణం చేయకపోవడంతో వాహన దారులు ఇబ్బందులు ఎదు ర్కొనే పరి స్థితులు కనిపిస్తునా ్నయి. అధికారుల పర్యవేక్షణ పూర్తిగా లోపించిందని పలువురు ఆరోపిస్తున్నారు. అధి కారుల పర్యవేక్షణలో రోడ్ల నిర్మాణాలు జరగవలసి ఉన్నప ్ప టికీ వారు కార్యాలయాలకు పరి మితం అవుతున్నారని విమర్శలు విని పిస్తున్నాయి. లక్కవరం రోడ్డు ప్రాంతంలో రోడ్డు నిర్మాణం సక్ర మంగా లేకపోవడంతోపాటు డ్రైనేజీ లు కూడా లేకపోవడం వలన వర్షాకాలం ఇబ ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉంది. సర్కిల్ పెద్దగా ఉండటంతో పాఠశాల బస్సు లు కూడా ఈ ప్రాంతం నుండే వెళుతుంటాయి. అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకొని పూర్తిస్థాయి రోడ్డు నిర్మాణం చేయాలని ఆ కాలనీవాసులు కోరుతున్నారు.

# మాలిపురం శివారులో నేలకొరిగిన విద్యుత్ స్తంభం

*తిరుమలగిరి 27 ప్రభాతవార్త*

మున్సిపాల్టీ కేంద్రంలోని మాలిపురం శివారులో ఇటీవల కురిసిన వర్షాలకు విద్యుత్ స్తంభం విరిగి నేలకొరిగి నాలుగు రోజులైన సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు మూల యాదగిరి, లక్ష్మయ్య, వీరయ్య, వెంకన్నలు ఆవేదన వ్యక్తం చేశారు. అది కూలీ వ్యవసాయ భూమి మీద పడడం మూలంగా పశువులు మనుషులు అటుగా ఎవరైన వెళ్లినచో విద్యుత్ షాక్ తగిలే ప్రమాదం ఉందని వెంటనే దానిని పునరుద్ధరించాలని కోరారు. వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో విద్యుత్ అంతరాయం వల్ల వ్యవసాయం చేసుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే విరిగిన విద్యుత్ స్తంభం తొలగించి నూతన విద్యుత్ స్తంభం పునరుద్దరించాలని డిమాండ్ చేశారు.



# ప్రధానమంత్రి జీవనజ్యోతి చెక్ అందజేత

*శాలిగౌరారం 27 ప్రభాతవార్త*



మండలంలోని మనిమద్దే గ్రామానికి చెందిన పజ్జురి మంగమ్మ ఇటీవల మరణించగా ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన కింద మంజూరైన రూ. 2 లక్షల చెక్కును మంగళవారం ఏపిజివిబి బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ్‌కుమార్ తల్లి పిచ్చమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాలిగౌరారం ఏపిజివిబిలో ఖాతా కలిగిన మంగమ్మ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన కింద రూ. 330 ప్రీమియం చెల్లించింది. ఆమె మరణించడంతో భీమా నుంచి మంజూరైన చెక్‌ను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాసియర్ వీరబాబు, ఫీల్డ్ ఆఫీసర్ శివకుమార్, రవివర్మ తదితరులు పాల్గొన్నారు.

# క్విజ్ పోటీలో గుండెపురి విద్యార్థులకు ప్రథమస్థానం

*తిరుమలగిరి 27 ప్రభాతవార్త*



తుంగతుర్తి మండలాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు తుంగతుర్తిలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మంగళవారం నిర్వహించిన ఫైనాన్షియల్ లిటరసీ క్విజ్ పోటీలలో తిరుమలగిరి మండలం గుండెపురి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాలకుర్తి మౌనిక, గుండెబోయిన శివమణి, ప్రథమస్థానం సాధించి జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమయ్య, ఉపాధ్యాయ బృందం రామా రావు, లక్ష్మణ్, మహేష్, స్వరూప, రవి, ఆనంద భాస్కర్‌లు అభినందించారు.

# బిజెపి బహిరంగ లేఖ ఆవిష్కరణ

*తిరుమలగిరి 27 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండల కేంద్రంలో ఈ నెల 29న జరిగే బిఆర్ఎస్ తుంగతుర్తి ప్రగతి నివేదన సభకు విచ్చేయుచున్న ఐటి శాఖ మంత్రి కెట ిఆర్‌కు బిజెపి ఆధ్వర్యంలో బహిరంగ లేఖను మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామ చంద్రయ్య మాట్లాడుతూ నియోజకవర్గంలో అవినీతి అక్రమాలు విచ్చల విడిగా జరుగుతున్నాయని చెప్పారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. బిక్కేరు వాగు నుండి ఇసుక రోజు వందల లారీలలో తరలిపోతున్న ఎందుకు పట్టించుకోవగం లేదని ప్రశ్నించారు. బిజెపి ఆధ్వర్యంలో ఆవిష్కరించిన బహిరంగ లేఖకు మంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దీనదయాళ్, యాదగిరి, వెంకటరెడ్డి, అశోక్, సోమిరెడ్డి, నరేష్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేరండి.. భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోండి..

## ఆర్ఐఓ రమావత్ దస్రూనాయక్

ప్రభాతవార్త: నల్లగొండ : నల్లగొండ జిల్లాలో ప్రభుత్వ ఇంటర్ కళాశాలల్లో ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్లు జరుగుతున్నాయి. రెండవ సంవత్సరం తరగతులు ప్రారంభమయ్యాయి. కళాశాలల్లో ఉచిత బుక్స్ అందజేస్తున్నాం. అనుభవజ్ఞులైన అధ్యాపకులచే బోధన అందించడంతో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నాం. ఎంసెట్, నీట్‌లాంటి పరీక్షలకు ఉచితంగా ఆన్‌లైన్ కోచింగ్ అందిస్తున్నాం. కావున, విద్యార్థులు ఈవిషయాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ కళాశాలల్లో చేరి వారి భవిష్యత్తులకు బంగారు బాటలు వేసుకోవాలని నల్లగొండ జిల్లా ఇంటర్మీడియట్ బోర్డ్ ఆర్ఐఓ రమావత్ దస్రూనాయక్ అన్నారు. ప్రభాతవార్తకు ఆయన ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ ఇంటర్వ్యూ విశేషాలు ఇలా..



**ప్రభాతవార్త:** జిల్లాలో ఈసారి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఎన్ని ప్రవేశాలు వచ్చే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు. అందుకోసం ఏమి చర్యలు చేపడుతున్నారు.

**ఆర్ఐఓ:** ఈవిద్యాసంవత్సరం నాలుగువేలకు పైగా మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం అడ్మిషన్లు వచ్చాయి.

**ప్రభాతవార్త:** ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ఎంతమంది విద్యార్థులు ప్రభుత్వ జూనియర కళాశాలల్లో అడ్మిషన్లు తీసుకున్నారు.

**ఆర్ఐఓ:** జిల్లా వ్యాప్తంగా జూనియర్ కళాశాలల్లో 1988మంది విద్యార్థులు అడ్మిషన్లు తీసుకున్నారు.

**ప్రభాతవార్త:** ద్వితీయ సంవత్సరం తరగతులు ప్రారంభమయ్యాయా?

**ఆర్ఐఓ:** ద్వితీయ సంవత్సరం తరగతులు ప్రారంభమయ్యాయి.

**ప్రభాతవార్త:** విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు ఏం చర్యలు తీసుకుంటున్నారు?

**ఆర్ఐఓ:** కళాశాలల్లో చేరేందుకు ఉచిత అడ్మిషన్లు, ఉచిత బుక్స్, కచ్చితంగా టెక్స్ట్‌బుక్స్, మంత్లీ యూనిట్ టెస్ట్స్, అనుభవం కలిగిన అధ్యాపకులచే విద్యాబోధన తదితర వంటివి అందిస్తున్నాం.

**ప్రభాతవార్త:** జిల్లాలో ఎన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలున్నాయి. వాటిలో ఎన్ని కాలేజీలకు పర్మినెంట్ ప్రిన్సిపాల్స్ ఉన్నారు.ఇంచార్జి ప్రిన్సిపాల్స్ ఎంతమంది?

**ఆర్ఐఓ:** ప్రభుత్వ కళాశాలలు 13కుగాను 12 కళాశాలల్లో పర్మినెంట్ ప్రిన్సిపల్స్ ఉన్నారు. ఒక కాలేజీకి ఇంచార్జి ఉన్నారు.

**ప్రభాతవార్త:** ఈ కళాశాలల్లో ఎంతమంది అధ్యాపకులు పనిచేస్తున్నారు.

**ఆర్ఐఓ:** ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 210మంది అధ్యాపకులున్నారు.

**ప్రభాతవార్త:** జిల్లాలో ఇటీవల ఎంతమంది ఒప్పంద అధ్యాపకులు క్రమబద్ధీకరించబడ్డారు.

**ఆర్ఐఓ:** జిల్లాలో 130మంది ఒప్పంద అధ్యాపకులు పర్మినెంట్ చేయబడటం జరిగింది.

**ప్రభాతవార్త:** కళాశాలల్లో ఈఏడాది ఎవరినైనా అతిథి అధ్యాపకులను తీసుకుంటున్నారా?

**ఆర్ఐఓ:** ఇంతవరకు ఎవరినీ తీసుకోలేదు. తీసుకునే అవకాశం ఉంది.

**ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రభుత్వ కళాశాలల్లో ప్రభుత్వం నుంచి గ్రాంట్లు సక్రమంగా వస్తున్నాయా?

**ఆర్ఐఓ:** కళాశాలలకు ప్రభుత్వపరంగా ఎలాంటి గ్రాంట్లు రాలేదు.

**ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రభుత్వ కళాశాలల్లో ఏమైనా సమస్యలు ఎదుర్కొంటున్నారా?. విద్యార్థులకు సరైన వసతులున్నాయా?

**ఆర్ఐఓ:** ప్రధానంగా 13కళాశాలలకు పక్కా భవనాలు ఉన్నాయి. నార్కెట్‌పల్లి మండలంలో కళాశాలకు పక్కాభవనం లేదు. దేవరకొండ, నాంపల్లి కళాశాలలో ఒక పక్క కాంపౌండ్ వాల్ నిర్మించాల్సి ఉంది. అదేవిధంగా మిర్యాలగూడలో కూడా అసంపూర్తిగా సమస్య ఉంది. విద్యార్థులకు ఎలాంటి ఆటంకం జరగకుండా సరైన వసతులు కల్పిస్తున్నాం.

**ప్రభాతవార్త:** కళాశాలల్లో సైన్స్ విద్యార్థులకు సంబంధించి ప్రయోగశాలల్లో రసాయనాల లాంటి కొరత ఏమైనా ఉందా?

**ఆర్ఐఓ:** కళాశాలలకు ప్రభుత్వపరంగా ఎలాంటి రసాయనాలు అందడం లేదు.

**ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రభుత్వ కళాశాలల్లో ఎంసెట్, నీట్ లాంటి పరీక్షలకు ఏమైనా శిక్షణ అందించేందుకు చర్యలు చేపడుతున్నారా?

**ఆర్ఐఓ:** ఎంసెట్, నీట్‌పై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నాం. కళాశాలల్లో ఆన్‌లైన్ కోచింగ్‌తో అందిస్తున్నాం. ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదివే విద్యార్థులకు సెలవు దినాల్లో ప్రత్యేక కోచింగ్ ఇచ్చేందుకు ఆలోచన చేస్తున్నాం.

**ప్రభాతవార్త:** ప్రభుత్వ కళాశాలల్లో ఉత్తీర్ణత పెంచేందుకు ఎలాంటి చర్యలు చేపట్టబోతున్నారు?

**ఆర్ఐఓ:** అనుభవజ్ఞులైన అధ్యాపకులచే ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందిస్తున్నాం. కాంపిటేటివ్ పరీక్షలకు విద్యార్థులను సమాయత్తం చేస్తున్నాం.

**ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రభుత్వ కళాశాలల్లో తరగతి గదులు, మరుగుదొడ్లు, మూత్రశాలలు తదితర వసతులు అన్ని కళాశాలల్లో ఉన్నాయా?. ఒక వేళ లేనిచోట్ల ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

**ఆర్ఐఓ:** కళాశాలల్లో తరగతి గదులు ప్రతిచోట కలిగి ఉన్నాయి. మూత్రశాలలు, మరుగుదొడ్లు శుభ్రపరచడానికి ప్రభుత్వ పరంగా ఎలాంటి నిధులు లేవు. ఈవిషయంలో కొంచెం ఇబ్బంది కలుగుతుంది.

**ప్రభాతవార్త:** ప్రభుత్వ కళాశాలలకు రావాలనే విద్యార్థులకు మీరిచ్చే సందేశం ఏమిటి?

**ఆర్ఐఓ:** ప్రభుత్వ కళాశాలకు వచ్చే విద్యార్థుల కోంస ఉచిత కోచింగ్, సబ్జెక్టు పరంగా అధ్యాపకులను నియమించి అత్యుత్తమ ఫలితాలు సాధించే దిశగా బోధన చేయడం జరుగుతుంది. కావున, పదవ తరగతి పూర్తయిన విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేరండి. అనుభవజ్ఞులైన అధ్యాపకుల విద్యాబోధనతో మీరు మంచి ఫలితాలు సాధిస్తారు.అందుకే, విద్యార్థులు ప్రభుత్వ కళాశాలల్లో వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోండి.

## ప్రజల కోసం పనిచేసే నాయకులను ఎన్నుకోవాలి

-మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి



మిర్యాలగూడ క్రైం, జూన్ 27 ప్రభాతవార్త : పూటకో పార్టీ రోజుకో పార్టీ మారే నాయకులు తయారయ్యారని, ప్రజా సంక్షేమాన్ని మరిచి సొంత స్వలాభం, స్వార్థం కోసం పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆరోపించారు. మంగళవారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయ గందరగోళం నెలకొందని, ప్రజలు అయోమయం లో ఉన్నారని చెప్పారు. పార్టీల నాయకుల తీరు అసహించుకునేరీతిలో ఉందని విమర్శించారు. సొంత ప్రయోజనాల కోసం పార్టీలు మారుతున్నారు తప్ప ప్రజా ప్రయోజనాలు లేవని, ఈ విషయాన్ని ప్రజలు గుర్తించుకోవాలని చెప్పారు. అధికారంలోకి వచ్చి ప్రజల సొమ్మును దోచుకునేందుకు అవినీతి అక్రమాలకు పాల్పడినందుకు రాజకీయ పార్టీల నాయకుడు వ్యవహరిస్తున్నారని చెప్పారు. ప్రజా సమస్యలపై మాట్లాడే నాయకులు కరువైయ్యారని, విధానాలపై మాట్లాడేది కేవలం వామపక్షాలేనన్నారు. వామపక్షాల ప్రతినిధులు చట్టసభలో ఉంటే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ప్రజలు ఈ విషయాలను గుర్తుంచుకొని ప్రజల కోసం పనిచేసే నాయకులను ఎంచుకోవాలని, విధానాలపై పనిచేసే వారిని చట్ట సభలకు పంపించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బీకార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, రవినాయక్, మంగారెడ్డి, రాంమూర్తి, ఆంథు, రామచంద్రు, కోటిరెడ్డి, రామారావు, బాబునాయక్ పాల్గొన్నారు.

## జిల్లాలోని వివిధ కేసులలో నమోదు అయిన వాహనాలకు వేలం : జిల్లా ఎస్పి కె. అపూర్వరావు

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ: నల్లగొండ జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో అన్నోన్ (అన్‌క్లెమ్‌డ్, అబాండెడ్ వెయికిల్స్) వివిధ రకములైన (96) టు వీలర్స్, (17) త్రి విల్లర్స్, (5) ఫోర్ విల్లర్స్ (మొత్తం 118) వాహనాలపై 102 సిఆర్పిసి కేసులు నమోదు చేసి పత్రికా ప్రకటన ద్వారా ప్రజలకు సంబంధిత వాహన యజమానులు ఎవరైనా ఉంటే వాహన డాక్యుమెంట్లు చూపించుకొని వాహనాలను తీసుకొని వెళ్ళాలని తెలియజేయడం జరిగింది. (06) నెలల కాల వ్యవధి గడువు ముగిసినందున, జిల్లా పరిధిలోని (118) వివిధ రకాల వాహనాలకు జిల్లా ఎస్పి నియమించిన బహిరంగ వేలానికి సంబంధించిన కమిటి ఆధ్వర్యంలో తేది 4.7.2023 రోజున ఉదయం సమయం 1 గంటలకు జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రం నందు బహిరంగ ( స్క్రాప్‌గా) వేలం పాట వేయబడును. ఆసక్తిగలవారు వేలం పాటలో పాల్గొని వేలంపాట ద్వారా వాహనాలు స్వాదీనం చేసుకున్న వారు వేలంపాట డబ్బులు చెల్లించి సంబంధిత వాహనాలను తీసుకొని వెళ్ళాలని జిల్లా ఎస్పి ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ వేలంలో పాల్గొనాలనుకునేవారు వారికి సంబంధించిన ఆధార్‌కార్డు, ఏదైనా గుర్తింపుకార్డులు (కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఆమోదం పొందినది) మరియు ఇతర వివరాలు గల పత్రాలు వారి వెంట తీసుకొని రాగలరు. పూర్తి వివరాల కోసం మోటార్ ట్రాన్స్‌పోర్ట్ ఇన్‌స్పెక్టర్ నెంబర్ 9494998805ను సంప్రదించాలని సూచించారు.

# జడ్జి ఆకస్మిక తనిఖీతో బయటపడ్డ గురుకులం డొల్లతనం







### -చర్యలు తీసుకుంటేనే లక్ష్యాలు నెరవేరుతాయి

రాజాపేట, ప్రభాతవార్త : రాజాపేట మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల, పాఠశాలను ఆలేరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి రాజాపేట మండల లీగల్ సెల్ అథారిటీ చైర్మన్ సూర సుమలత ఆకస్మిక తనిఖీతో డొల్లతనం బయటపడింది. అడుగడుగునా నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థలు హస్టల్ కొనసాగుతున్నట్లు స్పష్టమైంది. ప్రభుత్వ ఉద్దేశం రాజాపేట గురుకులంలో నెరవేరడం లేదనే విషయం జడ్జీ తనిఖీలు కనిపించింది. ఉపాధ్యాయులు ఎక్కువ శాతం స్థానికంగా ఉండకపోవడం విధులు సరిగా నిర్వర్తించకపోవడం పిల్లలకు సరైన విద్యా బోధన జరగకపోవడం మెనూ ప్రకారం భోజన ఏర్పాటు హస్టల్ పూర్తిగా అపరిశుభ్రత వాతావరణం అధ్వాన్న స్థితి ఉండడం ఇలా పూర్తి స్థాయిలో గురుకులం దుర్భరంగా ఉన్నట్లు బయటపడింది. గురుకుల పాఠశాల, కళాశాలలో ఎస్ఎస్సీ ఇంటర్ పరీక్షా సెంటర్ కొనసాగుతుండడంతో విద్యాభోధన లేకున్నప్పటికి ఉత్తీర్ణత శాతం ఎక్కువగా రావడం జరుగుతుంది. రాజాపేట గురుకుల విద్యాలయ సంస్థ సవ్యంగా కొనసాగేందుకు ఉన్నతాధికారులు వెంటనే చర్యలు చేపట్టి లోటుపాట్లను సరిదిద్ది సమస్యలు పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

## పుట్టినగడ్డకు పేరు తేవాలి : సర్పంచి

డిండి, జూన్ 27 ప్రభాతవార్త

పుట్టిన గడ్డకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని డిండి సర్పంచి మేకల సాయమ్మకాశన్న పేర్కొన్నారు. మంగళవారం మండలకేంద్రానికి చెందిన నారిమళ్ల రాంబాబు కూతురు నారిమళ్ల ప్రవళిక పిఈటి సెట్‌లో రాష్ట్రస్థాయిలో మొదటిర్యాంకు సాధించిన సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా సర్పంచి మాట్లాడుతూ ప్రవళిక చిన్ననాటి నుంచే క్రీడల్లో మంచి గుర్తింపును పొందిందని, పిఈటి సెట్‌లో రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానంలో పొందడం తమకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ఈసందర్భంగా పలువురు ప్రవళికను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండలపార్టీ ఉపాధ్యక్షులు బాదమోని శ్రీనివాస్‌గౌడ్, ఎం.ఎ.ఖలీమ్, మల్లేష్, చింతపల్లి నరేష్, ఆర్‌పిఆర్‌పి పిఈటి పరశురామ్, వార్డుసభ్యులు బాలయ్య, సాలయ్య, చింతపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు కలెక్టరేట్ ముందు పెన్షనర్ల నిరసన

రాజాపేట, ప్రభాతవార్త :

పెన్షనర్ల జేఏసీ ఆధ్వర్యంలో 28న కలెక్టరేట్‌ల వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపి జిల్లా కలెక్టర్‌కు అత్యవసర డిమాండ్‌లను తెలియజేస్తూ మెమోరాండం సమర్పించాలని యాదాద్రి భువనగిరి జిల్లా ప్రభుత్వ పెన్షన్‌దారుల సంయుక్త కార్యాచరణ సమితి పిలుపునిచ్చింది. మంగళవారం వారు మాట్లాడుతూ .. కలెక్టరేట్ నందు జరిగే నిరసనకు పెన్షనర్‌లు అధిక సంఖ్యలో పాల్గొని మన డిమాండ్‌లను సాధించుటకు సహకరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు బందారు రవివర్ధన్, కదారు రమేష్‌బాబు, బొమ్మకంటి బాలరాజు తెలిపారు.

## జులై 6 నుంచి సమ్మెకు వెళ్తున్న గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులు

బీబీనగర్, జూన్ 27 ప్రభాతవార్త

గ్రామ పంచాయతీ ఉద్యోగుల కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జులై 6 నుంచి సమ్మెకు వెళ్తున్నట్లు తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక జెఏసి నాయకులు స్పష్టం చేశారు. ఈ మేరకు బీబీనగర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ శ్రీవాణి, ఇంచార్జీ ఎంపిఓ జాంగీర్‌కు మంగళవారం సమ్మె నోటీసు అందించారు. గ్రామ పంచాయతీలో సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, పిఆర్‌సిలో నిర్ణయించిన బేసిక్ ప్రకారం పంచాయతీ సిబ్బందికి రూ.19 వేల వేతనం చెల్లించాలని, అర్హులైన బిల్ కలెక్టర్లను పంచాయతీ కార్యదర్శులుగా పదోన్నతి కల్పించాలన్నారు. ప్రధాన డిమాండ్లతో కూడిన సమ్మె నోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, జిల్లా కన్వీనర్ గడ్డం ఈశ్వరయ్య, మండల అధ్యక్షులు పాశం బాలయ్య, మండల ఉపాధ్యక్షులు బండి మల్లేశం, సిల్వర్ రమేష్, రామారావు, మార్కండేయ, హేమలత, లింగం తదితరులున్నారు.



## బిల్యాతండా యువకులకు బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్లు అందజేత

తుర్కపల్లి ప్రభాతవార్త:



మండలంలోని బిల్యా నాయక్ తండా గ్రామంలో మంగళవారం బీర్ల ఫౌండేషన్ చైర్మన్, ఆలేరు నియోజకవర్గం ఇంచార్జి బీర్ల ఐలయ్య సహకారంతో బిల్యా తండా గ్రామ శాఖ ఆధ్వర్యంలో మైత్రి బంజార యూత్ యువకులకు క్రికెట్ కిట్లును అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనావత్ శంకర్‌నాయక్, మండల ప్రధాన కార్యదర్శి చాడ భాస్కర్‌రెడ్డి, రుస్తాపూర్ ఎంపీటీసీ ధనావత్ మోహన్‌బాబునాయక్, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు రఘు, గ్రామశాఖ అధ్యక్షులు మడోత్ సుధాకర్ నాయక్, నాయకులు బిచ్చు నాయక్, శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామయువకులు పాల్గొన్నారు.

## తల్లి ఇద్దరు పిల్లలు ఆత్మహత్య

### పిల్లలను సంపులో వేసి తాను దూకి ఆత్మహత్య చేసుకున్న గృహిణి

చౌటుప్పల్, జూన్ 27 ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని మల్లికార్జున్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్న ఓ కుటుంబం ఆత్మహత్య చేసుకుంది. వలిగొండ మండలం గుట్టకింది గొల్నెపల్లికి చెందిన అవిశెట్టి మల్లేశం తన భార్య రాజేశ్వరి(30), తన ఇద్దరు కుమారులతో కలిసి స్థానిక మల్లికార్జున నగర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. మల్లేశం లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. మంగళవారం రాజేశ్వరీ తన ఇద్దరు పిల్లలను ఇంట్లోని నీటి సంపులో వేసి తాను కూడా సంపులో దూకి ఆత్మహత్య చేసుకుంది. భర్త ఇంటికి వచ్చే సరికి సంపు మూత తీసి ఉండటంతో గమనించడంతో సంపులో పడిఉన్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలిరావాల్సి ఉంది.



## యువకులకు వాలీబాల్ కిట్లను అందజేసిన మాజీ ఎంపిటీసీ

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలోని యువకులకు వాలీబాల్ కీట్లను ఆలేరు మార్కెట్ మాజీ డైరెక్టర్, మాజీ ఎంపీటీసీ గుగులోతు బద్దు నాయక్ మంగళవారం బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువకులకు చదువుతోపాటు ఆటల్లో కూడా ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాడిశెట్టి సురేందర్, సంతోష్, వీరు, బద్రి, నవీన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రీయ ఉత్పత్తులకు అధిక డిమాండ్

త్రిపురారం,27జూన్,ప్రభాతవార్త:

మారుతున్న వాతావరణ పరిస్థితులు,పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా రైతులకు అవగాహన కల్పించి సేంద్రియ సాగుపై అవగాహన పెంచాలని నాబార్డ్ అభివృద్ధి జిల్లా మేనేజర్ వినయ్ కుమార్ అన్నారు. మండలంలోని కంపసాగర్ కృషి విజ్ఞాన కేంద్రంలో నాబార్డు సౌజన్యంతో న్యూట్రా గార్డెన్,సేంద్రీయ కూరగాయల సాగుపై మూడు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమం మంగళవారం ముగిసింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సేంద్రీయ ఉత్పత్తులపై ప్రస్తుత మార్కెట్‌లో అధిక డిమాండ్ ఉన్నందున రైతులు పెరటిసాగు, మిద్దెసాగు, పందిరి సాగుపై సేంద్రియ పద్ధతిలో ఆరోగ్యకరమైన ఉత్పత్తులను అందించాలన్నారు. వీటివల్ల రైతులకు అధిక ఫలసాయంతో పాటు వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహించేందుకు తమ సహకారం ఉంటుందని అన్నారు. కెవికె కార్యక్రమాల సమన్వయకర్త డాక్టర్ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ చంద్రశేఖర్, పల్లవి, రాములమ్మ, సాయికిరణ్; రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

వలిగొండ, ప్రభాతవార్త :



మండలంలోని నాతాళ్లగూడెం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో పొట్టోళ్ళ ఎల్లస్వామి మృతిచెందారు. మంగళవారం వారి కుటుంబాన్ని పరామర్శించి ఆడపిల్లలకు అండగా ఉంటానని ధైర్యం చెప్పి ఆర్థికంగా తోడు ఉంటానని హామీ ఇచ్చి రూ.20వేల నగదు అందజేశారు. అదేవిధంగా ఉద్దగిరి నాగేష్ కూడా పక్షవాతం రావడంతో రూ.10వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్‌రాజు ,మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, నాతాళ్ళగూడెం సర్పంచ్ ఉలిపే మల్లేశం, గ్రామ శాఖ అధ్యక్షులు పలుసం బాలరాజు, బత్తిని లింగయ్య, సహదేవ్, బోళ్ళ శ్రీనివాస్, కంకల కిష్టయ్య, మాజీ ఎంపీటీసీ పల్సం సతీష్, ఉద్దగిరి భాస్కర్, గరిసె రవి, జెలిదే నాగేశ్వర్, కాసుల వెంకన్న, పాండు, సుక్కకిషన్, సుధాకర్, బాలేశ్వర్, సంజీవ, లింగస్వామి, సాయిలు, కిష్టయ్య, శివకుమార్, నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీడ్కోలు సంబరాలు...

తిమ్మాపూర్:

మండల పరిధిలోని ఎల్ఎండి కాలనీలో గల శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం మెకానికల్,సీ.యస్ .ఈ విభాగాల ఆధ్వర్యంలో వీడ్కోలు సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు నృత్యాలతో సందడి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి హాజరైన కర్ర నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నిత్య చైతన్య అజ్ఞానాన్ని చెరిపేస్తూ విజ్ఞాన సముపార్జన చేసిన వారందరికి జీవన సాఫల్య సిద్ధి అభిస్తుందని అన్నారు. ప్రిన్సిపాల్ జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కోర్సు పూర్తి అయిన విద్యార్థులు తృతీయ సంవత్సరం విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని,ప్రాంగణ నియామకాల్లో ఉద్యోగాలు సాధించి తమ కంపెనీలో నైపుణాలు సాధించి ఉన్నత స్థాయికి వెళ్లాలని అన్నారు. మెకానికల్,సీ.యస్.ఈ విభాగాల్లోని విద్యార్థులు అధిక సంఖ్యలో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ ఇన్‌చార్జీ డాక్టర్ సి.హెచ్ శశికాంత్,గొంటి రమేష్ మీడియా ఇన్ చార్జీ అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పీఏసీఎస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### -డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట ప్రభాతవార్త :

నల్లగొండ జిల్లా సహకార కేంద్రం బ్యాంకు చైర్మన్ తెలంగాణ రాష్ట్ర సహకారంపై అపెక్స్ బ్యాంకు వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి చిన్న కందుకూరు గ్రామానికి చెందిన కోళ్ళ సత్తయ్య తండ్రి మల్లయ్యకు గొర్రెల పెంపకం కోసం రూ.8లక్షల రుణాన్ని మంజూరు చేస్తూ పత్రం అంజేశారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ .. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వంగంపల్లి ద్వారా రైతులకు రుణాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలియజేస్తూ అదేవిధంగా రుణాలను సకాలంలో చెల్లించి సహకార సంఘం బలోపేతానికి కృషి చేయాలని తెలియజేశారు.

## సివిల్ సర్వీస్ ప్రిలిమినరీ, మెయిన్స్‌కోచింగ్‌కై దరఖాస్తు చేసుకునేందుకు జులై 2 చివరి తేది

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:

షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖకు చెందిన రాష్ట్ర స్టడీ సర్కిల్ నందు సివిల్స్ ప్రిలిమినరీ, మెయిన్స్ (పదినెలల రెసిడెన్షియల్) కోచింగ్‌కై దరఖాస్తు చేసుకునేందుకు ఆఖరు తేది రెండవ తేది అని స్టడీ సర్కిల్ డైరక్టర్ శ్రీధర్ తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి 2300 మంది దరఖాస్తు చేసుకున్నారని రాత పరీక్షను హైద్రాబాద్, వరంగల్, నిజామాబాద్‌లలో జులై నెల 9వ తేదిన నిర్వహిస్తామని తెలిపారు. 100 ప్రశ్నలు కలిగిన జనరల్ స్టడీస్ పరీక్ష 40ప్రశ్నలు కలిగిన సిశాట్ పరీక్ష మొత్తం 140 ప్రశ్నలు కల ఈ పరీక్షను రాసేందుకు సమయం మూడు గంటలు అని తెలియజేశారు. రాత పరీక్షను అప్లై చేసిన అభ్యర్థులు తమకు అనుకూలమైన ఎంపిక చేసుకున్న నగరము / పట్టణము నందు రాయవచ్చునని తెలిపారు. ఈ పరీక్ష ద్వారా వందమందిని ఎంపిక చేస్తామని అందులో 75సీట్లు షెడ్యూల్డ్ కులాల వారికి, 15 సీట్లు వెనుకబడిన తరగతుల వారికి 10 సీట్లు షెడ్యూల్డ్ తెగల వారికి కేటాయించడం జరిగిందని తెలిపారు. మొత్తంలో 33.33శాతం మహిళలకు, 5శాతం వికలాంగులకు చెందుతాయని తెలిపారు. 2022 23వ సంవత్సరంలో 18 మంది ప్రిలిమ్స్ నందు ఉత్తీర్ణులై మెయిన్స్ పరీక్ష రాసారని, అందులో ముగ్గురు ఇంటర్వ్యూకు ఎంపిక అయి ఢిల్లీకి వెళితే ఒకరికి 885వ ర్యాంకు వచ్చిందని ఐఆర్ఎస్ (ఇన్‌కమ్‌ట్యాక్స్) లేదా ఐఆర్ఎస్ కస్టమ్స్ పోస్టు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. కాబట్టి సివిల్ సర్వీసెస్ ఆశావహులైన పట్టభద్రులు, రాష్ట్ర స్టడీ సర్కిల్ నందు ప్రవేశం పొందే ఈ అవకాశం వినియోగించుకునేందుకు ప్రవేశపరీక్షకై ఆఖరు తేది అయిన జులై 2వ తేదిలోగా దరఖాస్తు చేసుకోవాలని నల్లగొండ జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధికి శాఖ డిప్యూటి డైరక్టర్ సల్మాబాను కోరారు.

## అపన్నహస్తం కొరకు ఎదురుచూపు

మోతె, జూన్ 27, ప్రభాతవార్త:

అసలే పేదకుటుంబం, కూలీ పనులు చేస్తేనే కుటుంబం గడిచే దుస్థితి, ఆపై చుట్టుముట్టిన అనారోగ్యం ఇంటి పెద్ద 6 సంవత్సరాలుగా మంచానికే పరిమితం కావడంతో తమ కష్టాన్ని ఎవరికి చెప్పుకోవాలో తెలియక బార్య తల్లిడిల్లుతుంది. మండలంలోని ఉర్లుగొండ గ్రామానికి చెందిన లంజపల్లి వీరబాబుకు నరాల, కండరాల సంబంధిత వ్యాది సమస్యతో బాదపడుతూ మంచానికే పరిమితమయ్యాడు. తన భర్త నడవాలన్న ఆశతో ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించారు. అప్పులు చేసి మందులు వాడిన మార్పు కనిపించకపోవడంతో ప్రయత్నాలు విరమించుకున్నారు. పించన్ వస్తున్న మందులకే సరిపోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇద్దరు ఆడపిల్లలను పోషించేందుకు భర్త, బార్య కూలికి వెలితేనే కుటుంబం గడిచే పరిస్థితి భర్త మంచానికి పరిమితం కావడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయి.



అనారోగ్యంపాలైన భర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటూనే కూలికి పోతూ కుటుంబాన్ని సాకుతుంది. మా దీనిస్థితిని చూసి ఎవరైనా దాతలు కానీ, ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

## విద్యార్థులకు మండల స్థాయి క్విజ్ పోటీ

### గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం

పెన్‌పహాడ్, జూన్ 27, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్బిఐ ఆధ్వర్యంలో ఫైనాన్షియల్ లిట్రసి అవగాహన కొరకు విద్యార్థులకు మండల స్థాయి క్విజ్ పోటీలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓఎస్ రవి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. వెంకన్న, ఎస్బిఐ గడ్డిపల్లి మేనేజర్ సుకుమార్ లు క్విజ్ కాంపిటీషన్‌లో జెడ్‌పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల లింగాల విద్యార్థులు ప్రథమ బహుమతి, తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్తులు ద్వితీయ బహుమతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెన్‌పహాడ్ విద్యార్థులు తృతీయ బహుమతి సాదించగా వీరికి వరుసగా ప్రదమ ద్వితీయ, తృతీయ విజేతలకు వరుసగా 5000, 4000, 3000 నగదును వారి బ్యాంకు అకౌంట్లో జమ చేశారు. విజేతలకు బహుమతి



ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి ఎన్. రవి పాల్గొని విజేతలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్తులు బ్యాంకింగ్ రంగం పట్ల అవగాహన పెంపొందించుకుంటే భవిష్యత్తులో ఆరికపరమైన సవాళ్లను ఎదుర్కొంటారని సూచించారు. అనంతరం అన్ని పాఠశాల విద్యార్థులకు పార్టిసిపేషన్ సర్టిఫికేట్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మధుసుదన్‌రెడ్డి, వివిధ పాఠశా ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం

ఆలేరు, జూన్ 27, ప్రభాతవార్త:

వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుదగాని హరిశంకర్‌గౌడ్ అన్నారు. మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో బూత్ నెంబర్ 188లో మహారాజ్ సంపర్క్ కార్యక్రమంలో బాగంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆలేరు పట్టణ కేంద్రంలోని ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ



కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సుదగాని హరిశంకర్‌గౌడ్ హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఎన్నికలప్పుడే హామీలు గుర్తుకు వస్తాయని ఎద్దేవ చేశారు. పేదలకు చేసిన హామీలు ఒక్కటీ నెరవేరలేదన్నారు. అన్ని వర్గాల ప్రజలు మోసం చేసిన కేఆర్‌ను తుంగలో తొక్కడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సముద్రాల కల్పన, పట్టణ అద్యక్షులు బడుగు జహంగీర్, అమృతం నర్సింహా, బందెల సుబాష్, కటకం రాజు, రమేష్, జట్ట సిద్దులు, ఆంజనేయులు, వత్తిరాములు, వెంకటేస్, హనుమంతు, శ్రీదర్, రాజు, మురళి, శ్రీనివాస్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

ఆలేరు, జూన్ 27, ప్రభాతవార్త:



ఆలేరు మున్సిపల్ పరిధిలో 12వ వార్డుకు చెందిన అంకర్ల శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయంని తెలుకొని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ పత్తి వెంకటేష్, పట్టన ప్రధాన కార్యదర్శి దయ్యాల సంపత్, 12వ వార్డు అద్యక్షులు ఆలేటి బాలకిషన్, బీఆర్ఎస్ యువజన నాయకులు ఆలేటి అనిల్, జింకల భరత్‌యాదవ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మహిళలు 48 మందికి వైద్య పరీక్షలు

నేరేడుచర్లటౌన్ జూన్ 27 ప్రభాతవార్త



నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మంగళవారం ఆరోగ్య మహిళ కార్యక్రమంలో 48మంది మహిళలకు పరీకలు చేశారు. మహిళలకు పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు ఇచ్చి మందులను పంపిణీ చేశారు. అవసరమైన 27 మంది మహిళల రక్త నమూనాలు సేకరించి టి-హబ్‌కు పంపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులుపున్నా నాగిని, బి.సౌమ్య, సీతామహాలక్ష్మి, ఆర్.శృతి, సూపర్‌వైజర్ జయమ్మ, స్టాఫ్‌నర్స్ వై.స్వాతి, ఎల్‌టిఎం సునిత, జగదీశ్వర్, ఎఎన్ఎంలు ఎం.పుష్పవతి, జి.సునిత, జి.శిరీష, ఆశా వర్కర్లు నాగేంద్ర, మోతి, ఎలిషమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ చాలీసా పారాయణములు

మేళ్ళచెరువు జూన్ 27 ప్రభాతవార్త

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా హనుమా చాలీసా పారాయణములు, తమలపాకులతో అర్చనలు, సింధూరంతో అలంకరణలు, పంచామృతాభిషేకములు, హారతులు, భజనలు, గుడి సేవలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో ఆలయచైర్మన్ శెట్టి రాజకుమార్, సుదర్శనం మోహనకృష్ణమాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటిన ఆర్టీసి డ్రైవర్ దంపతులకు సన్మానం

చిట్యాల రూరల్, జూన్ 27, ప్రభాతవార్త:



ఆర్టీసి బస్సులో ప్రయాణిస్తున్న ఓ మహిళకు అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో విధి నిర్వహణలో నున్న బస్సు డ్రైవర్ ఆమెను ఆసుపత్రిలో చేర్పించి మానవత్వాన్ని చాటుకున్నారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన ఆర్టీసి డ్రైవర్ దండంపల్లి సత్తయ్య విధులు నిర్వహిస్తున్న క్రమంలో ఆ బస్సులో ప్రయాణిస్తున్న విజయవాడకు చెందిన పార్వతి (67) అనే ప్రయాణీకురాలు అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో స్పృహ కోల్పోయింది. దీంతో వెంటనే స్పందించిన డ్రైవర్ సత్తయ్య ఆమెకు సిపిఆర్ చేసి 108 అంబులెన్స్‌లో ఎల్‌బి నగర్‌లోని ఆరెంజ్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది. ఈ విషయాన్ని ఆయన మృతురాలి కుటుంబ సభ్యులకు చరవాణి ద్వారా సమాచారం అందించాడు. వెంటనే అక్కడికి చేరుకున్న మృతురాలి కుటుంబ సభ్యులకు మృతురాలి వద్దనున్న 25 తులాల బంగారం, రూ. 30వేలు నగదును అప్పగించాడు. మృతురాలి దహన సంస్కారాలు ఇటీవల ముగిశాయి. మంగళవారం మృతురాలి కుమార్తె జ్యోతి, బంధువులు బస్సు డ్రైవర్ చూపిన ఉదార స్వభావం, నిజాయితీని మెచ్చి వారి ఉరుమడ్ల గ్రామానికి విచ్చేసి సత్తయ్య దంపతులకు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి సన్మానించి అభినందించారు.

## పత్తి వెంకటేష్‌కు సన్మానం

ఆలేరు, జూన్ 27, ప్రభాతవార్త:

ఆలేరు మున్సిపల్ పరిధిలో 12వ వార్డుకు చెందిన పత్తి వెంకటేష్‌కు ఇటీవల ఆలేరు నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా పదవి దక్కడంతో ఈ విషయాన్ని తెలుసుకొని మంగళవారం స్థానిక పాల కేంద్రం ఆవరణంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అదికార ప్రతినిధి ముదిగొండ



శ్రీకాంత్ ఘనంగా శాలువాతో సత్కరించి పూల బొకేతో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దాసి సంతోష్, మన్నే సంతోష్, ఆలేటి అజయ్, పత్తి రాజు, బింగి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి బిజెపి కార్యక్రమం

**కేతేపల్లి, జూన్27, ప్రభాతవార్త:**

నకిరేకల్ నియోజకవర్గం కేతేపల్లి మండలం బొప్పారం గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు రాచకొండ గోపి ఆధ్వర్యంలో ఇంటింటికి బిజెపి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేపూరి రవీందర్ పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడీ 9 సంవత్సరాల కాలంలో సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమం వైపు అడుగులు వేస్తూ భారత దేశ అభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతున్నారన్నారు. అవినీతిరహిత పాలనను కొనసాగిస్తున్నారన్నారు. బిజెపి నాయకులు గ్రామంలో వాడ వాడల ఇంటి ఇంటికి తిరుగుతూ ప్రధాని నరేంద్రమోడీ విజయాలను తెలియపరుస్తూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచార కరపత్రాలను ఇంటింటికి వెళ్లి అందజేశారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి 9090902024 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వండి ప్రధాన మంత్రికి మద్దతుగా తెలుపండి అని ప్రచారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ అంత్యోదయ స్ఫూర్తితో ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, పేదల గృహాలకు నల్ల నీరు మరియు విద్యుత్ అందించడం, రైతు సంక్షేమానికి పెద్దపీట ప్రధానమంత్రి కిసాన్ యోజన ద్వారా రూ. 12కోట్ల మంది రైతులకు ఏడాదికి రూ. 6000 ఆర్థిక



సహాయం ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన ద్వారా 37.5కోట్ల మంది రైతులు నమోదు, యంఎస్‌పిలో చారిత్రాత్మక పెరుగుదల, కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా 4కోట్ల రైతులకు రూ. 4.7లక్షల కోట్ల క్రెడిట్, ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన ద్వారా 57 లక్షల మంది రైతులకు లబ్ది, మౌలిక సదుపాయాల అపూర్వ వృద్ధి, పియం గతి శక్తి మాస్టర్ ప్లాన్ ఏర్పాటు, వందే భారత్ రైలు ప్రారంభం, జాతీయ రహదారుల నిర్మాణం వేగం, ఈశాన్య రాష్ట్రాల చారిత్రక అభివృద్ధి, ఈశాన్య రాష్ట్రాల్లో 76శాతం తగ్గిన తీవ్రవాద ఘటనలు, అస్సాంలో 2000 మెగావాట్ల జల విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణం, సాంస్కృతిక వారసత్వంలో కొత్త శకం, అయోధ్య రామ జన్మభూమిలో భవ్య మందిరం, కాశీ విశ్వనాథ్, ఉజ్జయిని మహంకాళి ఆలయంలో గ్రాండ్ కారిడార్ నిర్మాణం, సోమనాథ్, కేదార్‌నాథ్ ఆలయాల పునరుద్ధరణ, జన్ జాతీయ గౌరవ్ దివస్.

## రైతులు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

**హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 27 ప్రభాతవార్త**



స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు రైతులకు రుణాలను ఇస్తున్నామని రైతులు సద్వినియోగంచేసుకోవాలని పిఏసిఎస్ చైర్మన్ యరగాని శ్రీనివాస్‌గౌడ్ కోరారు. మంగళవారం జరిగిన కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రైతులకు స్వల్పకాలిక రుణాలు, దీర్ఘకాలిక రుణాల కింద పాడిగేదెలు, గొర్రెల పెంపకం, కోళ్ల పెంపకం(పౌల్ట్రీ), ట్రాక్టర్ వరికోత యంత్రాలు, వరినాటు యంత్రాల రుణాలు ఇవ్వడంతోపాటు అన్ని రకా ల వరి విత్తనాలు, జీలుగు విత్తనములు, అన్ని రకాల పురుగు మందులు, ఎరువులు, 4 స్ట్రోక్ పవర్‌స్ప్రేయర్‌లు అందుబాటులో ధరలలో కలవని రైతులు సద్వినియోగం చేసుకోగలరని పేర్కొన్నారు. అనంతరం సంఘ మొదటి వార్డ్ డైరెక్టర్ ఇందిరాల పాపయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించినందున ఆయన భార్య ఇందిరాల లక్ష్మి మొదటి వార్డు డైరెక్టర్‌గా ఆమోదిస్తూ తీర్మానించారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు కంచర్ల మధుసూదన్‌రెడ్డి, డైరెక్టర్లు దేవరం మల్లీశ్వరి, కందుల పద్మ, గోసుల శ్రీను, దుగ్గి బ్రహ్మం, జక్కుల నరేందర్, జక్కుల మల్లమ్మ పాల్గొన్నారు.

## ఫైలేరియా బాధితులు ప్రభుత్వ వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా కీటకజనిత వ్యాధుల నివారణ అధికారిణి సాహితి

**నేరేడుచర్లటౌన్ జూన్ 27 ప్రభాతవార్త**

ఫైలేరియా బాధితులు ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను, సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కీటక జనిత వ్యాధుల నివారణ అధికారిణి సాహితి కోరారు. మంగళవారం నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో బోదకాల బాధితులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని పలు సూచనలిచ్చారు. తప ్పనిసరిగా వైద్యులు సూచించిన సూచనలు పాటించాలన్నారు. ప్రతినిత్యం ఫైలేరియా వచ్చిన అవయవాన్ని పరిశుభ్రంగా ఉం చుకోవాలని సూచించారు. క్యూలెక్స్ దోమ కుట్టడం ద్వారా ఫైలేరియా వ్యాధి వ్యాపిస్తుందని, ఈ వ్యాధి ఉన్న వారికి తరుచు జ్వరం, ఆయాసం రావడం, శా ్వసనాళాలు పాడైపోవడం, కాళ్లు, చేతులు వాపు వస్తాయనా ్నరు. ఈ వ్యాధి నియంత్రణకు ప్రతి ఒక్కరు సంవత్సరానికి ఒకసారి డిఈసి మాత్రలు వేసుకోవాలన్నారు. బోదకాల వ్యాధికి తప ్పనిసరిగా చికిత్స చేయించుకుంటే నియంత్రించవచ్చన్నారు. దోమలు కుట్టకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసు కోవాలన్నారు. బోదకాల బాధితులు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలన్నారు. నేరేడుచర్ల,



పెంచికల్‌దిన్నె ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో 80మంది బోదకాల బాధితులు ఉన్నారని తెలిపారు. గర్భిణీ స్త్రీలు, రెండు సంవత్సరాల చిన్నారులు, ఇతర వ్యాధులతో బాధపడేవారు డిఈసీ మాత్రలకు దూరంగా ఉండాలని తెలిపారు. అన ంతరం ప్రభుత్వం సరఫరా చేసిన 7 రకాల ఎంఎండిపి కిట్లను బాధితులకు అందజేసి శుభ్రం చేసుకునే విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార ్యక్రమంలో వైద్యాధికారులు పున్నా నాగిని, సౌమ్యశ్రీ, సీతామహాలక్ష్మి, ఎంఎ వో షాబుద్దీన్, సబ్ యూనిట్ అధికారులు శ్రీనివాసరావు, అంజయ్య, సూపర్‌వైజర్లు శ్యాంసుందర్‌రెడ్డి, జయమ్మ, హెల్త్ అసిస్టెంట్లు నర్సయ్య, హరికృష్ణ, లింగయ్య, వెంకయ ్య, ఆశ వర్కర్ తులసి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవెంకటేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

**హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 27 ప్రభాతవార్త**



పట్టణంలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాల, ఎన్ఎస్‌పి క్యాంప్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శ్రీవెంకటేశ్వర ఫౌండేషన్‌హుజూర్‌నగర్ వారి ఆధ్వర్యంలో ఉచితంగా రూ.1 లక్ష 20 వేల విలువైన నోటు పుస్తకాలను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీవెంకటేశ్వర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రావూరి శివప్రసాద్ మాట్లాడుతూ మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విస్తృత సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యా ర్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలు సాధించాలన్నారు. ఈ కార ్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, వెంకటేశ్వర ఫౌండేషన్ డైరెక్టర్స్ వేముల నర్సయ ్య, అద్దంకి పవన్‌కుమార్, భువనగిరి రమణ, పాఠశాలల హెచ్ఎంలు మల్లెల ఉదయశ్రీ, రాధాదుర్గ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, సంక్షేమ హాస్టళ్లు ఏర్పాటు చేయాలి

**కొండమల్లేపల్లి, జూన్ 27 ప్రభాతవార్త**

అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్న కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, సంక్షేమ హాస్టళ్లు ఏర్పాటు చేయాలని ఎన్ఎస్‌యుఐ తెలంగాణ స్టేట్ కో-ఆర్డినేటర్ ఎండి ఖదీర్ అన్నారు. కొండమల్లేపల్లి మండలంలోని ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలో సంవత్సరానికి దాదాపుగా 800నుంచి 1000మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాస్తున్నారు. ఇందులో చాలామంది విద్యార్థులు స్థానికంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల లేక హైదరాబాద్, నల్లగొండ, మిర్యాలగూడ లాంటి పట్టణాలకు వెళ్లి వేలల్లో ఫీజులు కడుతూ ఇబ్బందులు పడుతున్నారు. కొంతమంది విద్యార్థులు దేవరకండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్నారు. అలా చదివే విద్యార్థుల్లో చాలామందికి వారి ఊరి నుంచి దేవరకొండ వరకు సరైన బస్ సౌకర్యం లేక దూరప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులకు గురి అవుతున్నారు. అలాగే ఆర్థికంగా స్తోమత లేని విద్యార్థులు పదవ తరగతి నుంచే విద్యకు దూరమై దుకాణాల్లో కూలీలుగా, గుమస్తాలుగా పనిచేస్తున్నారు. అదేవిధంగా ప్రస్తుతం ప్రైవేటు,




ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న సుదూర ప్రాంత విద్యార్థులకు సంక్షేమ వసతి గృహాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. వచ్చే విద్యా సంవత్సరం కల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, సంక్షేమ వసతి గృహాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రమావత్ రమేష్ నాయక్, కుంచాల నాగేంద్ర, నల్లగాసు ఆంజనేయులు, పంగ శివ పాల్గొన్నారు.

## ఉచిత న్యాయ సహాయ న్యాయవాది నియామకం

**హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 27 ప్రభాతవార్త**



హుజూర్‌నగర్ ప్రథమ శ్రేణి న్యాయమూరి కోర్టుకు ఉచిత న్యాయ సహాయ న్యాయవాదిని నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ ్య కార్యదర్శి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కోర్టుకు స్థానిక న్యాయవాది కుక్కడపు నర్సింహారావును ఉచిత న్యాయ సహాయ నా ్యయవాదిగా యమిస్తున్నట్లు ఆ ఉత్తర్వులలో పేరొ ్కన్నారు. ఆయన ఈ పదవిలో మూడు సంవత్సరాలపాటు కొ నసాగనున్నారు. స్వతహాగా న్యాయవాదిని నియమి ంచుకోలేని వారికి న్యాయ సహాయాన్ని అ ందించడమే గాకుండా వారి తరఫున న్యాయ స్థానంలో వాదించవలసి ఉంటుంది. ఆయన నియామకానికి హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రామిరెడ్డి, అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు, న్యాయవాదులు కుక ్కడపు బాలకృష్ణ, రవికుమార్, యాదగిరి, ప్రవీణ్, వట్టికూటి అంజయ ్య, రమణారెడ్డి, నాగేష్ రాథోడ్, క్రాంతికుమార్, ప్రదీప్తి, కృష్ణయ్య, సురేష్, కమతం నాగార్జున,వు,శ్రీనివాసరావు, వెంకటరెడ్డి, సురేష్‌నాయక్, శంకర్‌నాయక్, వెంకటేష్‌నాయక్, నారాయణరెడ్డి, నాగేందర్ హర్షం వ్యక్తం చేశారు.

## బిఎస్‌పి కొండమల్లేపల్లి మండల అధ్యక్షునిగా గ్యార యాదగిరి

**కొండమల్లేపల్లి, జూన్ 28 ప్రభాతవార్త**

దేవరకొండలో జరిగిన బహుజన్ సమాజ్ పార్టీ సమీక్షా సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆదేశానుసారం కొండమల్లేపల్లి మండల అధ్యక్షునిగా గ్యార యాదగిరిని నియమించడం జరిగింది. ఈసందర్భంగా యాదగిరి మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో బిఎస్‌పి మండల అధ్యక్షునిగా బాధ్యతలు ఇచ్చినందుకు ప్రవీణ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈనియామకానికి సహకరించిన దేవరకొండ అసెంబ్లీ అధ్యక్షులు రమావత్ రమేష్‌నాయక్, నియోజకవర్గ ఇంచార్జిలు జనార్ధన్ గౌడ్, ఎర్ర కృష్ణ జాంబవ్, నియోజకవర్గ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా స్వేరో నెట్ వర్క్‌లో ఆర్ఎస్‌పి అడు గుజాడల్లో కీలకంగా పనిచేస్తున్న నాపై ఎంతో నమ్మకంతో నాకిచ్చిన బాధ్యతను సమర్ధవంతంగా బహుజన్ సమాజ్ పార్టీ బలోపేతం దిశగా పనిచేస్తానని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామగ్రామాన బహుజన్ సమాజ్ పార్టీని తీసుకెళ్తానన్నారు.



# మహిళలు కాంగ్రెస్ పార్టీ విస్తరణలో కీలకపాత్ర పోషించాలి

**సూర్యాపేట, జూన్ 27, (ప్రభాతవార్త):**
మహిళలు కాంగ్రెస్ పార్టీ విస్తరణకు కీలకపాత్ర పోషించాలని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు అన్నారు. కేంద్రంలోని బీజేపీ, తెలంగాణ రాష్ట్రంలోని బీఆర్ఎస్ పార్టీ పరిపాలనలో నిత్యావసర వస్తువులు, గ్యాస్, విద్యుత్ ధరలు, ఆర్టీసీ చార్జీలు పెరగడంతో మధ్యతరగతి ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆమె అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం నందు మంగళవారం జరిగిన మహిళా కాంగ్రెస్ సమీక్ష సమావేశంలో సునీతారావు ముఖ్యఅతిథిగా పాల్గొని జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులనకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెరుగుతున్న ధరలతో పాటు యువతకు ఉద్యోగ ఉపాది అవకాశాలు లేవని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే యువతకు పెద్ద ఎత్తున ఉపాది అవకాశాలు కల్పిస్తామని, గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గిస్తామని అన్నారు. రాజీవ్ గాంధీ ఆన్‌లైన్ క్విజ్ పోటీలలో పాల్గొని



బహుమతులు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్‌రావు, నీలా పద్మ, దుర్గారాణి, వివిధ మండలాల నుండి వచ్చిన మహిళా నాయకులు పాల్గొన్నారు.

# జులై 3న కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి

**చండూరు, 27జూన్, (ప్రభాతవార్త):**
అర్హులైన పేదలందరికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని జులై 3న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నారువ జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. మంగళవారం చండూరులో సిపిఎం మండల కమిటి సమావేశం సిపిఎం మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ్ గౌడ్ అధ్యక్షన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్ల స్థలాలు ఉన్నవారికి 3లక్షల రూపాయలుకేటాయిస్తామని చెప్పి ఇంతవరకు నెరవేర్చకపోవడంతో ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. అర్హులైన నిరుపేదలందరికీ సొంత ఇంటి స్థలం ఉన్నవారికి 3లక్షల రూపాయలు ఏమూలాకు సరిపోవని 5లక్షలు, పట్టణ ప్రాంతాలలో 10లక్షల రూపాయలు ఇవ్వాలని, పేదలకు గత ప్రభుత్వాలు ఇచ్చిన ఇండ్ల స్థలాల భూములను ఇండ్ల స్థలాలకే కేటాయించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాలలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లను ఆప్రాంతాలలోని పేదలను గుర్తించి వారికి ఇవ్వాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయల రుణ మాఫి నేటికీ నెరవేర్చలేదని అన్నారు. పంట రుణాలను నాబార్డు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణ పరిమితిని పెంచిరైతులకు పంట



రుణాలు ఇవ్వాలని ఆయన కోరారు. జిల్లా అధికారులు కల్తీ విత్తనాలను అరికట్టాలని, విక్రయించేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇండ్ల స్థలాలు పేదలకు కేటాయిస్తామని చెప్పిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని పేదలకు న్యాయం జరగాలంటే నేడు ప్రజా సంఘాల ఐఖ్యవేదిక ఆధ్వర్యంలో ఉద్యమాలు చేయక తప్పదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మొగుదాల వెంకటేశం, కొత్తపల్లి నరసింహ, చిట్టిమల్ల లింగయ్య, గౌసియా బేగం, తదితరులు ఉన్నారు.

# క్రీడలను పారదర్శకంగా నిర్వహించాలి

**త్రిపురారం, 27జూన్, (ప్రభాతవార్త):**
యువతలో దాగిఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు దోహదపడే క్రీడలను నిర్వాహకులు చిత్తశుద్ధితో క్రీడా స్ఫూర్తితో పారదర్శకంగా నిర్వహించాలని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బుసిరెడ్డి ఫౌండేషన్, అరుణ్‌యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి నల్లగొండ జిల్లాస్థాయి క్రికెట్ క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేహదారుఢ్యాలను, స్నేహ సంబంధాలను పెంపొందించే క్రీడలను క్రీడా స్ఫూర్తితో ఆడాలని ,గెలుపు ఓటమిలను సమానంగా స్వీకరించి క్రీడలలో పాల్గొనాలన్నారు. సమాజసేవలో భాగంగా, మానవసేవే మాధవ సేవ లక్ష్యంతో తమ ఫౌండేషన్ చేపట్టే ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి(సాగర్) మండల వైస్ ఎంపిపి దిలీప్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మార్తి భారత్ రెడ్డి, స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు అనంతరెడ్డి, నాయకులు అనుముల వెంకట్‌రెడ్డి, మజ్జిగపు వెంకట్‌రెడ్డి, బుసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, నిర్వాహకులు అరుణ్‌రెడ్డి, విజయ్, ఫౌండేషన్ సభ్యులు శ్రీనివాస్, చిరంజీవి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

**పేద విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తా:**
ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే పేద మధ్యతరగతి విద్యార్థుల



విద్యాభివృద్ధికి కృషి చేస్తానని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని దుబ్బా క్వార్టర్స్, కంపాసాగర్ పాఠశాలలోని విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్య, నోట్ పుస్తకాలు అందిస్తుందని వారికి అత్యవసరమైన స్కూల్ బ్యాగులను నియోజకవర్గ వ్యాప్తంగా అందించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. అంతకుముందు ఆయనను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. మండల కేంద్రంలోని దత్తాత్రేయ ఆశ్రమానికి 30వేల రూపాయల విరాళం అందజేశారు.

## విద్యతోనే సమసమాజ నిర్మాణం సాధ్యం

**హాలియా, (ప్రభాతవార్త). జూన్ 27:**
విద్యతోనే సమసమాజ నిర్మాణం సాధ్యమవుతుందని బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. మంగళవారం అనుముల మండలం అనుముల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు పౌండేషన్ అధ్వర్యంలో స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ విద్యతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని, మనకు ఉన్న దాంట్లో కొంత ఇతరులకు సహాయం చేయడంలోనే నిజమైన సంతృప్తి లభిస్తుందన్నారు. నిరుపేదలకు సహాయం చేయడంలో బుసిరెడ్డి పౌండేషన్ ముందు వరుసలో ఉంటుందన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యడవల్లి



దిలీప్‌రెడ్డి, మండల విద్యాధికారులు బాలాజీనాయక్, బాలునాయక్, అనుముల మండల చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, భరత్‌రెడ్డి, అనంతరెడ్డి, ప్రధానోపాధ్యాయులు చంద్రుడు, హనుమనాయక్, పద్మారెడ్డి, ఎగ్జిక్యూటివ్ చిరంజీవి, తరుణ్, పౌండేషన్ కోఆర్డినేటర్ మండలి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఓగోడు గ్రామశాఖ అధ్యక్షుడు మాతృమూర్తి మృతికి సంతాపం

**నకిరేకల్, జూన్ 27 (ప్రభాతవార్త) :**



నకిరేకల్ మండలం ఓగోడు గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు రంగు వీరయ్య మాతృమూర్తి మృతి పట్ల మంగళవారం కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ సందర్శించి సంతాపం తెలిపి నివాళులర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు నకిరేకంటి ఏసుపాదం, పన్నాల రాఘవరెడ్డి, గార్లపాటి రవీందర్‌రెడ్డి, దుబ్బాక యాదగిరిరెడ్డి, బ్రహ్మదేవర రమేష్, దూలం సోములు, అబ్బగోని మహేష్, వెంకటేష్, జాని, శివ, విగ్నేష్, సందీప్, యూసుఫ్, సతీష్ తదితరులు ఉన్నారు.

## త్వరలో టిడిపి నూతన కమిటిల ఏర్పాటు

**నకిరేకల్, జూన్ 27 (ప్రభాతవార్త) :**
నకిరేకల్ నియోజకవర్గంలోని నకిరేకల్ మండల, నకిరేకల్ మున్సిపాలిటీతో పాటు కేతేపల్లి, కట్టంగూర్ మండలాలలో టిడిపి మండల కమిటిలు అసంపూర్తిగా ఉన్నందున వాటిని రద్దు చేసి త్వరలో పూర్తిస్థాయి నూతన కమిటిలు ఏర్పాటు చేయనున్నట్లు టిడిపి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి యాతాకుల అంజయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా మండలాల పార్టీ శ్రేణుల అభిప్రాయం, పార్టీ రాష్ట్ర అధిష్టానం సూచనల మేరకు మండల, గ్రామ నూతన కమిటీలు చేయనున్నట్లు తెలిపారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**త్రిపురారం, 27జూన్, (ప్రభాతవార్త):**
త్రిపురారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 28న ఉదయం 11గంటలకు మండల పరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో ఎంపిపి అనుముల పాండమ్మ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో ఆర్. అలివేలు మంగమ్మ తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ఇట్టి సమావేశానికి గౌరవ సభ్యులు, అధికారులు సకాలంలో హాజరు కావాలన్నారు. ఆమె వెంట ఎంపిడివో దూపాటి భిక్షంరాజు, కార్యాలయ పర్యవేక్షకులు సత్యప్రభ, కలకొండ శివ, తదితరులు ఉన్నారు.

## క్విజ్ ప్రోగ్రాం విజేతలకు బహుమతుల అందజేత

**హాలియా, (ప్రభాతవార్త). జూన్ 27:**



అర్‌బీఐ అధ్వర్యంలో నిర్వహించిన ఎఫ్ఎల్ క్విజ్(అర్థిక అక్షరాస్యత-ఫైనాన్స్ లెటరసీ) ప్రోగ్రాంలో మండల స్థాయిలో గెలుపొందిన విజేతలకు మంగళవారం హాలియా జెడ్‌పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు గుండా కృష్ణమూర్తి, ఎన్‌డీసీసీబీ హాలియా బ్రాంచ్ మేనేజర్ కె.అలివేలు, ఫీల్డ్ అఫీసర్ శ్రీనివాస్‌ల చేతుల మీదుగా బహుమతుల అందజేశారు. ఈసందర్భంగా మొదటి బహుమతి 5వేలు జెడ్‌పీహెచ్ఎస్ హాలియా, రెండవ బహుమతి 4వేలు జెడ్‌పీహెచ్ఎస్ హాలియా, మూడవ బహుమతి 3వేలు కెజీబీవీ అనుముల విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అక్కయ్యబాబు, మందా సైదులురావుగౌతమ్, లింగయ్య, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# మాలల హక్కుల సాధనకై ఐక్యంగా పోరాడాలి

వలిగొండ, ప్రభాతవార్త :
మాలల హక్కుల సాధనకై మాలలు ఐక్యమత్యంతో ఉండాలని తెలంగాణ రాష్ట్ర మాల సంగాల జేఏసీ చైర్మన్ చెరుకు రాంచందర్, చీఫ్ అడ్వైజర్ రావుల అంజయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి రవిలు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సాయిగణేష్ ఫంక్షన్‌హాల్‌లో మామిండ్ల రత్నయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర సాధనలో మాలల ఉపకులాలు పోరాటం చేసి సాధించుకున్న తెలంగాణలో మాలలకు అన్యాయం జరుగుతుందని, మాలల న్యాయమైన డిమాండ్ల సాధనకే జేఏసీ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. సంక్షేమ పథకాలలో జనాభా ప్రాతిపదికన సముచిత స్థానాన్ని అన్ని రాజకీయ పార్టీలు కల్పించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం మాలలు రూ.40లక్షలు, ఉపకులాలు రూ.20లక్షల మంది ఉన్న సంక్షేమ పథకాలు దళిత బంధు, దళితులకు 3 ఎకరాల భూమి, గృహలక్ష్మి, కేజీ టూ పీజీ, ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని 32 సంఘాలతో జేఏసీ ఏర్పడిందని, అన్ని రంగాలలో మాలలు ముందుండేందుకు జేఏసీ పోరాటం చేస్తుందని, ప్రతిజిల్లా, మండలం, గ్రామాలలో సమావేశాలు నిర్వహించి మాలల ఐక్యతకు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కట స్వామి, కుసంగుల రాజు, శేఖర్, గుసంగి, రాములు, క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# యాదగిరిగుట్ట టీఎస్ఆర్టీసీ డిపోలో రక్తదాన శిబిరం

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్ర రవాణా సంస్థ టీఎస్ఆర్టీసీ యాదగిరిగుట్ట డిపోలో మంగళవారం మెగా రక్తదాన శిబిరాన్ని డిపో మేనేజర్ బి.శ్రీనివాస్ ముఖ్యఅతిథులుగా విచ్చేసిన నల్గొండ డిప్యూటీ రీజనల్ మేనేజర్ శివశంకర్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి డిపో మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్, ఆర్టీసీ ఉద్యోగులు, పీహెచ్‌బీ డ్రైవర్లు, స్థానిక యువకులు, స్థానిక యూనియన్ బ్యాంకు మేనేజర్ ఎం.నాగరాజు, యూబీఐ బ్యాంకు ఉద్యోగులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 60 మంది రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. రక్తదాన శిబిరంలో పాల్గొన్న రక్తదాతలకు యూబీఐ యాదగిరిగుట్ట శాఖ వారు పండ్లు, జ్యూస్‌లను అందజేశారు. అభయ బ్లడ్ సెంటర్ హైద్రాబాద్ వారు సర్టిఫికేట్‌లను ప్రదానం చేశారు.



# సమ్మె నోటీసును అందజేసిన గ్రామపంచాయతీ సిబ్బంది

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :
మంగళవారం ఆత్మకూరు (ఎం) గ్రామపంచాయతీ సిబ్బంది డిమాండ్ల సాధన కోసం గ్రామపంచాయతీ తెలంగాణ రాష్ట్ర జేఏసీ కమిటీ పిలుపు మేరకు జూన్ 06వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు దిగుతున్నట్లు సర్పంచ్ జెన్నాయికోడే నగేష్‌కు గ్రామపంచాయతీ సిబ్బంది నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కూరెళ్ల కిష్టయ్య మాట్లాడుతూ .. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.19వేలు చెల్లించాలని, కారోబార్, బిల్‌కలెక్టర్‌లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని, అర్హులందరికి ప్రమోషన్ కల్పించాలని, ఇన్సూరెన్స్ రూ.2లక్షల నుండి రూ.5లక్షల వరకు పెంచాలని, గ్రామపంచాయతీ సిబ్బందికి ఈఎస్ఐ, పీఎఫ్ ఇవ్వాలని, బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రాగటి శ్రీనివాస్, కోశాధికారి కల్వల లక్ష్మయ్య, సభ్యులు నల్ల ముత్తయ్య, పొలేపాక నర్సింహా, కొంగరి యాదగిరి, నరేష్, వేముల లక్ష్మీ, ఇంజమూరి లక్ష్మీ, మారెమ్మ, యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ భారత్ మిషన్ గ్రామీణ అమలుపై శిక్షణ కార్యక్రమం

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్వచ్ భారత్ మిషన్ గ్రామీణ రెండవ దశ అమలుపై మంగళవారం ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్ ప్రారంభించారు. అనంతరం మండలంలోని మల్కాపూర్ గ్రామంలో గ్రామ సోషల్ మ్యాప్ వేసి పల్లె ప్రగతి కార్యక్రమంలో నిర్మాణం చేసిన అభివృద్ది పనులను ప్రదర్శించి గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మానే ఉమాదేవి, గ్రామ సర్పంచ్ మేకల అమలా బాలకృష్ణ, టిటిటిలు ఎస్పిఎం కన్సల్టెంట్ మురళి, యాదగిరిగుట్ట ఈఓ రాజశేఖర్, ఏపీఓ లింగంపల్లి నరసయ్య, ఏపీఎం యాదగిరి, టిఏలు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.



## బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి బియ్యం పంపిణీ

తుర్కపల్లి ప్రభాతవార్త:
మండలంలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బరిగె మధు బీర్ల ఫౌండేషన్ చైర్మన్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు వీరారెడ్డిపల్లి ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్ సహకారంతో వీరారెడ్డిపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వల్లెపు రమేష్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు రామగోని వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల రాజు, తాటికొండ వెంకటేష్, బరిగె నవీన్, వీరారెడ్డి పల్లి గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుర్రాల కనకరాజు, పిడిశెట్టి వేమరాజు, పార్వతి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగురాలి వివాహానికి బీర్ల ఐలయ్య ఆర్థిక సహాయం

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన దివ్యాంగురాలైన గోపి రీటా అనే యువతి వివాహం కోసం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య ఆర్థిక సహాయం ఈ కార్యక్రమంలో బీర్ల ఐలయ్యతో పాటు ఓబీసీ మండల అధ్యక్షుడు శిఖ అరవింద్‌గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గోపి శ్రీను, తోట లోహిత ఉన్నారు.

## రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిని కలిసిన అంబాబాయ్

రాజాపేట, ప్రభాతవార్త :
రాజాపేట మండలం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చెదదీపు అంబాబాయ్ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావును కలిశారు. జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మా వెంకటస్వామితో కలిసి పరిచయం చేసుకున్నారు. రాజాపేట మండలంలోని పరిస్థితులను ఆమెకు వివరించారు. మండలానికి రావాలని ఈ సందర్భంగా కోరారు.



## జడ్జీని సన్మానించిన రాజాపేట వ్యాపారస్తులు

రాజాపేట, ప్రభాతవార్త :
ఆలేరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జీ రాజాపేట మండలం లీగల్ అథారిటీ చైర్మన్ సూర సుమలతను రాజాపేట వర్తక, వ్యాపారస్తులు సన్మానించారు. సోమవారం రాత్రి రాజాపేటలోని గురుకుల పాఠశాల, కళాశాలలో రాజాపేట మండల న్యాయ సేవా సమితి ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవంను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన సమావేశంలో జడ్జి పాల్గొన్న సందర్భంగా వ్యాపారస్తుడు పెద్ది సంతోష్‌కుమార్ గుప్త తదితరులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు రావుల రవీందర్‌రెడ్డి, రాజాపేట ఎస్సై సుధాకర్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు శ్రీనివాసులు, లీగల్‌ఎయిడ్ కౌన్సిల్ పెంట రమేష్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గొట్టిపాముల సాయికృష్ణ, న్యాయవాదులు పోశెట్టి రవికుమార్, కళాశాల ప్రిన్సిపల్ సీహెచ్ నరసింహాచార్యులు ఉన్నారు.

## పాల సంఘం చైర్మన్‌గా మారబోయిన రాజు ఎన్నిక

తుర్కపల్లి ప్రభాతవార్త:



మండలంలోని వాసాలమర్రి గ్రామంలోని పాల సంఘం చైర్మన్‌గా మారబోయిన రాజును మంగళవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన డైరెక్టర్లుగా పోగుల శ్రీనివాస్, పలుగుల దేవేందర్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ మాట్లాడుతూ.. పాల ఉత్పత్తి దారుల సమస్యల పరిష్కారానికి కృషి చేసి, పాల సంఘం అభివృద్దికి తోడ్పడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో పలుగుల భూపాల్, బాల్‌రెడ్డి, అంజయ్య, లక్ష్మయ్య మల్లేశం, సత్యం, రవి, దుడుక బాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆర్థిక విద్యప అవగాహన పెంపొందించుకోవాలి

కాల్వశ్రీరాంపూర్,(ప్రభాతవార్త :

విద్యార్థులు తమ విద్యార్థి దశనుండి ఆర్థిక క్రమ శిక్షణ కలిగి ఉండాలని అందుకు వారు పాఠశాల స్థాయి నుండి అవగాహన పెంపొందించుకోవాలని ఎంపిడిఓ రామ్మోహనాచారి అన్నారు. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు ఆర్థిక విద్యపై మంగళవారం నిర్వహించిన క్విజ్ పోటీల్లో విజేతలకు అభినందన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ క్విజ్ పోటీల్లో తారుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంబాడి మోహిత్,సుద్దాల మిథిలేష్‌లు,ప్రథమ స్థానంలో నిలువగా వీరికి 5000 రూపాయలు నగదు అందజేయడం జరిగింది. మిర్జంపేట జెడ్పిహెచ్ఎస్ చైతన్య శ్రీ చరణ్‌లు ద్వితీయ స్థాయంలో,నిలువగా వీరికి 4000 రూపాయల నగదు అందజేయడం జరిగింది. జెడ్పిహెచ్ఎస్ వెన్నంపల్లి కి చెందిన రష్మిత,రాంచరణ్‌లు,తృతీయ స్థానంలో నిలివారు. వీరికి మూడు వేల రూపాయలు నగదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య,ప్రధానోపాధ్యయులు



రమేష్,సుదర్శన్ గైడ్ టీచర్లు ఫైడిపల్లి చంద్రమోహన్,కరుణాకర్,రవిందర్‌తో పాటు ఆర్‌బిటి ప్రతినిధి వరుణ్ కుమార్,ఇన్విజిలేటర్ కిరణ్, కుమార్,ఉపాధ్యాయులు ఈర్ల సమ్మయ్య,మహేందర్,రమాదేవి,తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలు మారే ప్రవీణ్‌రెడ్డి నీకు ఎమ్మెల్యేపై మాట్లాడే అర్హత ఉందా

**ఒడితెల సతీష్ కుమార్ చేసిన అభివృద్దే హ్యాట్రిక్ విజయం ఖాయం**

**నిఖార్సైన లీడర్ కాబట్టే రెండు సార్లు గెలుపొందినది విజయం కాదా**

చిగురుమామిడి, (ప్రభాతవార్త

హుస్నాబాద్ నియోజక వర్గ అభివృద్ధి ప్రధాత, రెండు సార్లు అత్యధిక మెజారిటీ, ప్రజామోధంతో గెలిచిన ఒడితెల సతీష్‌కుమార్‌ను, స్వార్థంతో పార్టీలు మారి, రంగులు మార్చే కాంగ్రెస్ పార్టీ నాయకుడు అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి లోకల్, నాన్‌లోకల్ గురించి మాట్లాడటం సిగ్గు చేటు అని బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణారావు అన్నారు. చిగురుమామిడి మండల కేంద్రంలో మంగళవారం రోజున ఏర్పాటు చేసిన ప్రత్యేక విలేకరుల సమావేశంలో జీవి మాట్లాడుతూ సతీష్‌కుమార్ చేసిన, చేస్తున్న, చేయబోతున్న అభివృద్ధి పనులు చూసే కదా నియోజక వర్గ ప్రజలు రెండు సార్లు పట్టం కట్టిన విషయం మీ కంటికి కనిపించడం లేదా ? ముచ్చటగా మూడో సారి విజయం పొంది హ్యాట్రిక్ సాధించబోతున్న ఒడితెల సతీష్‌కుమార్ మీద స్థానికం, స్థానికేతరం అని మాట్లాడే అర్హత కాంగ్రెస్ పార్టీకి ఉందా అని హెచ్చరించారు. మీది బలమైన జాతీయ పార్టీ అయినప్పుడు, మీరు ప్రజాకర్షక లీడర్ అయినప్పుడు సతీష్‌కుమార్ పై నిలబడి ఎందుకు ఓడిపోయారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఒక్కసారి మీ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాన్‌లోకల్‌గా నిలబడి గెలిచిన చరిత్రను స్మరించుకోండి. ప్రవీణ్‌రెడ్డి గారు మీరు కాంగ్రెస్ పార్టీని వీడి ఏ పార్టీలోకి పోయారు, తిరిగి మళ్ళీ ఏ పార్టీలోకి వెళ్ళారో ఆత్మ విమర్శ చేసుకోవాలి. అధికారం కోసం రంగులు మార్చే ఊసరవెల్లి మీరు కాదా ? మీకు నియోజక వర్గంలో సతీష్‌కుమార్ చేసిన అభివృద్ధి కనిపించడం లేదా ? అసలు మీకు కాంగ్రెస్ పార్టీ టికెట్ వస్తుందో లేదో కనుక్కోండి. ఎందుకంటే ఒక్క పార్టీలో



స్థిరంగా ఉండని మీరు కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ ఆశించడం హాస్యాస్పదం. తెలంగాణ ప్రభుత్వం చేసిన అభివృద్ది పనులే ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌ను మరో సారి గెలిపించడం ఖాయమని జీవి రామకృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్, ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్, ఫ్యాక్స్ చైర్మన్ రమణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, రైతుబంధు జిల్లా సభ్యులు సాంబారి కొమురయ్య, రైసస మండల కోఆర్డినేటర్ పెనుకుల తిరుపతి, నాయకులు కొత్త శ్రీనివాస్‌రెడ్డి, రామోజు కృష్ణమాచారి, ఆకవరంమఠం శివప్రసాద్, సర్పంచ్‌లు బెజ్జంకి లక్ష్మన్, బోయిని శ్రీనివాస్, సన్నీల్ల వెంకటేశం, సుద్దాల ప్రవీన్, ఎంపిటీసీ మిట్టపల్లి మల్లేశం, మంకు శ్రీనివాస్‌రెడ్డి, అన్నాంద్ల సత్యనారాయణ, ముక్కెర సదానందం, ఎస్‌కే సిరాజ్, బెజ్జంకి రాంబాబు, సర్వర్‌పాషా, బోయిని మనోజ్, పిల్లి వేణు, బోయిని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్విజ్ పోటీలలో ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

గంభీరావుపేట, (ప్రభాతవార్త:

క్విజ్ పోటీలలో గంభీరావుపేట మండలం దమ్మన్నపేట ఆదర్శ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో జరిగిన ఫైనాన్స్ లిటరసీ పోటీలు మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించారు. మండల స్థాయిలో నిర్వహించిన పోటీలలో మండలంలోని 14 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. నిర్వహించిన ఇట్టి పోటీలలో ఆదర్శ పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థినిలు వైష్ణవి, అక్షయలు ప్రథమ స్థానంలో నిలిచి ఐదు వేల క్యాష్ ప్రైస్‌ను గెలుచుకుని జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. జిల్లా స్థాయి ఎంపిక కావడానికి విద్యార్థులకు శిక్షణ అందించిన ఉపాధ్యాయులు రేణుక, ప్రిన్సిపాల్ బొంది రమేష్, ఎస్ఎంసీ చైర్మన్ అబ్దుల్ రహీం మరియు ఉపాధ్యాయ బృందానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.



# పివి జయంతి వేడుకలను జయప్రదం చేయండి

కమాన్‌పూర్, (ప్రభాతవార్త.

నేడు కమాన్‌పూర్ మండల కేంద్రంలో ఉదయం 9గంటలకు నిర్వహించే పివి నర్సింహా రావు జయంతి వేడుకలను జయప్రదం చేయాలని కమాన్‌పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు పిలుపునిచ్చారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, అన్ని విభాగాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# విద్యుత్ షాక్‌తో గేదె మృతి

మల్లాపూర్ - (ప్రభాతవార్త :

మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన వేములవాడ చంద్రయ్య అనే రైతుకు చెందిన గేదె ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో మంగళవారం మృతి చెందింది. కాగా పశుగ్రాసం మేస్తున్న గేదె విద్యుత్ స్థంభను తాకగా విద్యుత్ షాక్‌తో మృతి చెందగా దాని విలువ సుమారు 70వేల విలువ ఉంటుందని ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కోరారు.

# పాలకుర్తి ప్రెస్‌భవన్‌పై తప్పుడు ఆరోపణలు

పాలకుర్తి, (ప్రభాతవార్త.

పాలకుర్తి ప్రెస్‌భవన్‌పై బసంతనగర్‌కు చెందిన బిఆర్ఎస్ వ్యక్తి ముత్యం అనిల్ గౌడ్ చేసిన ఆరోపణలు అర్థరహితమని, కేవలం తన తప్పును కప్పి పుచ్చుకోవడానికి చేసిన ఆరోపణలని బిజెపి మండల అధ్యక్షుడు పత్తి సంజీవ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముత్యం అనిల్ గౌడ్, అతని సోదరుల వ్యవహార శైలి మండలంలో అందరికీ తెలుసునని అన్నారు. వీరు చేసే ప్రతీ పని, చేసే దందాలను ప్రజలు గమనిస్తున్నారని ఆయన ఆరోపించారు. తమ తప్పులను కప్పి పుచ్చుకోవడానికే ముత్యం అనిల్ క్లబ్ సభ్యులపైన నిరాధారమైన ఆరోపణలు చేశాడని పత్తి సంజీవ్ దుయ్యబట్టారు. మీడియా మిత్రులను చంపుతానని బెదిరించడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అతని మట్టి దందాలపై ఒక పత్రికలో ప్రచురించినందుకు జీర్ణించుకోలేక ఈ తప్పుడు ఆరోపణలకు దిగాడని పత్తి సంజీవ్ ఆరోపించారు. తన పద్ధతిని మార్చుకోవాలని పత్తి సంజీవ్ పేర్కొన్నారు.

# సివిల్ సర్వీస్ లాంగ్ టర్మ్ కోచింగ్ కోసం దరఖాస్తు చేసుకోవాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, (ప్రభాతవార్త.

సివిల్ సర్వీస్ లాంగ్ టర్మ్ కోచింగ్ (ప్రిలిమ్స్-కమ్-మెయిన్స్) కోసం అర్హులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బిసి సంక్షేమ శాఖ, బిసి స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహించే సివిల్ సర్వీస్ లాంగ్ టర్మ్ కోచింగ్ కోసం పెద్దపల్లి జిల్లాలోని బిసి, ఎస్సీ, ఎస్టీ, ఈబిసి డిగ్రీ పాసైన అభ్యర్థులు ఉచిత శిక్షణ కోసం ఆన్‌లైన్‌లో జులై 10లోగా ఆన్‌లైన్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, జులై 16న ఆన్‌లైన్ పరీక్ష స్క్రీనింగ్ నిర్వహించి, జులై 21న పరీక్షా ఫలితాలను విడుదల చేసి, శిక్షణా తరగతులు 2023 జులై 31 నుంచి 2024 ఏప్రిల్ 30 వరకు బిసి స్టడీ సర్కిల్, ఉస్మానియా యూనివర్సిటీ సెంటర్, ఓయు క్యాంపస్‌తార్నాక హైదరాబాద్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు క్యాస్ట్, ఇన్కమ్, ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికెట్లతో ఆన్‌లైన్‌లో ఆప్లై చేసుకోవాలని, ఇతర వివరాలకు 040 27077929, 7780359322 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

# యుపిఎస్‌సి-సిఎస్ఎటి 2024 పరీక్ష కోసం మైనారిటీస్ అభ్యర్థులకు ఉచిత కోచింగ్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, (ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్, మైనారిటీల సంక్షేమ శాఖ హైదరాబాద్ ద్వారా యుపిఎస్‌సి-సిఎస్ఎటి 2024 పరీక్ష కోసం 2023-24 విద్యా సంవత్సరంలో 100 మైనారిటీస్ అభ్యర్థులకు ఉచిత కోచింగ్‌ను అందించనున్నట్లు, అర్హులైన మైనారిటీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణకు రిజర్వేషన్ల నియమం ప్రకారం మహిళా అభ్యర్థులకు 33.33శాతం సీట్లు, అన్ని రిజర్వ్ కేటగిరిలలో వికలాంగులకు 3శాతం సీట్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ప్రవేశం కోసం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలోని సాధారణ, ప్రొఫెషనల్ డిగ్రీ పూర్తి చేసిన మైనారిటీస్ అభ్యర్థులు ఆన్‌లైన్ వెబ్ సైట్ ద్వారా జులై 13లోగా దరఖాస్తు చేయాలని, స్క్రీనింగ్ టెస్ట్ జులై 23న ఉదయం 10గంట లనుంచి 12 గంటల వరకు జిల్లా కేంద్రంలోని మైనారిటీ గురుకుల బాలికల పాఠశాల, రంగంపల్లిలో నిర్వహించబడుతుందని, అర్హులైన, ఆసక్తి కలిగిన మైనారిటీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇతర వివరాలకు ఆన్‌లైన్‌లో ఈ మెయిల్‌లో, ఫోన్ నెంబర్ 040-23236122లో పనిరోజుల్లో సంప్రదించాలని జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ఉచితంగా కంది విత్తనాల పంపిణీ

కమాన్‌పూర్, (ప్రభాతవార్త.

మండలంలోని గుండారం రైతు వేదిక వద్ద మంగళవారం ఉచితంగా కంది విత్తనాలను పంపిణీ చేశారు. కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్, వ్యవసాయ అధికారి ప్రమోద్ చేతుల మీదుగా ఈ విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ సీడ్స్ ఆఫీసర్ యశ్వంత్, గ్రామ రైతు బంధు కో ఆర్డినేటర్ శంకర్ గౌడ్, వ్యవసాయ విస్తరణ అధికారులు వై.శ్రీనివాస్, ఎ.సురేష్ తదితరులున్నారు.

## రైతులు మెలకువల పాటించాలి : తెలంగాణ సీడ్ కార్పొరేషన్ డిఎం కృష్ణవేణి





కట్టంగూర్, జూన్ 27 ప్రభాతవార్త

విత్తనోత్పత్తిలో రైతులు సరైన జాగ్రత్తలు, మెలకువలు పాటించాలని తెలంగాణ సీడ్ కార్పొరేషన్ డిఎం కృష్ణవేణి పేర్కొన్నారు. మంగళ వారం మండలంలోని అయిటి పాముల లోని రైతువేదిక నందు రైతులకు విత్తనోత్పత్తి, పచ్చిరొట్ట సాగుపైన జరిగిన అవగాహన సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఖరీఫ్ సీజన్‌లో పంటలు సాగు చేసే ముందుకు ముఖ్యంగా ఆయకట్టు రైతులు పచ్చి రొట్ట ఎరువు సాగు చేసుకోవాలన్నారు. పచ్చిరొట్ట భూసారవంతానికి ఎంతో మేలని, ఇది కుళ్లడం వల్ల నేల భౌతికపరిస్థితి మెరుగుపడి నేలలో నీరు ఇంకే గుణం పెరుగుతుందని, పైగా సూక్ష్మజీవుల సంఖ్య కూడా పెరిగి ఉత్పాదక సామర్థ్యం పెరుగుతుందన్నారు. నత్రజని, ఫాస్పరస్, పొటాష్ వంటి మూలకాలు నేలలో చేర్చబడుతాయని, ఈఎరువులతో రసాయనిక ఎరువుల వాడకం కూడా కొంతవరకు తగ్గించుకుని నేల సమతుల్యతను కాపాడుకోవచ్చునన్నారు. ప్రతి రైతు తప్పనిసరిగా పొలాల్లో పచ్చిరొట్ట ఎరువు సాగు చేసుకుని భూసారం పెంచుకుంటే పంట దిగుబడి కూడా ఎక్కువ సాధించుకోవచ్చునని డిఎం కృష్ణవేణి సూచించారు. కట్టంగూర్ పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని, రైతులు వ్యవసాయాధికారుల సలహాలు,సూచనలు పాటించి సరైన దిగుబడి సాధించాలన్నారు. మండల వ్యవసాయాధికారి సంకోజు శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలోని రైతులకు ఆయా రైతు వేదికలయందు వ్యవసాయ సహాయకులు అందుబాటులోఉండి తగిన సలహాలు, సూచనలు అందజేస్తారని, రైతులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈఅవగాహన సదస్సులో వ్యవసాయ విస్తరణ అధికారి రమణ, రైతులు పాల్గొన్నారు.

## గోదావరి బ్రిడ్జికి ఇరువైపులా పెన్సింగ్ ఏర్పాటు చేయాలి

### - ఎస్‌టిపిలను పునరుద్ధరించాలి - నగర కమీషనర్‌కు మున్సిపల్ కార్పొరేటర్స్ ఫోరం వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త.

స్థానిక గోదావరి బ్రిడ్జీ వద్ద నది దూకి ఆత్మహత్యలు చేసుకుంటున్న నేపథ్యంలో ఆత్మహత్యల నివారణకు బ్రిడ్జికి ఇరువైపులా పెన్సింగ్ ఏర్పాటు చేయాలని, గోదావరి జలాలు కలుషితం కాకుండా ఉండేందుకు ఎస్‌టిపిలను పునరుద్ధరించాలని కోరుతూ రామగుండం నగర కమీషనర్ బి.సుమన్ రావుకు రామగుండం మున్సిపల్ కార్పొరేటర్స్ ఫోరం నాయకులు మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. గోదావరిఖనితోపాటు ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తులు క్షణికావేశానికి లోనై గోదావరి బ్రిడ్జీప నుంచి నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడుతున్నారని, ఇలాంటి సంఘటన వల్ల వ్యక్తుల జీవితం కొల్పోవడం కాకుండా వారి కుటుంబాలు దిక్కులేని స్థితిలోకి దిగజారి పోతున్నాయని అన్నారు. గోదావరి బ్రిడ్జీపై పెన్సింగ్ లేకపోవడం, ఆత్మ హత్యలకు అవకాశంగా మారిం దని, ఆత్మహత్యల నివారణకు గోదావరి బ్రిడ్జికి ఇరువైపులా అత్యవసరంగా పెన్సింగ్ వేయించాలని కోరారు. అలాగే రామగుండం ఎన్టీపీసీ, గోదావరిఖని ప్రాంతాలకు చెందిన, ఇతర పరిశ్రమల కలుషిత నీరు గోదావరిలో కలవడం వల్ల గోదావరి కలుషితం అయ్యిందని, దీని వల్ల సేవించిన ప్రజలు అనా రోగ్యాల భారీన పడుతున్నారని అన్నారు. ఇన్ని అనర్థాలకు కారణమైన ఎస్‌టిపిలు పని చేయక పోవడమేనని, యుద్ధ ప్రాతిపదికన పున రుద్ధరించాలని కోరారు. కమీషనర్ వీటికి సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. వినతి అందించిన వారిలో ఫోరం అధ్యక్షులు కన్నూరి సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి దాతు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మేకల సదానందం, ప్రధాన సలహాదారులు సాగంటి శంకర్, కార్యదర్శి, కోశాధికారి గణుముక్కుల తిరుపతి, నీల గణేష్, మీర్జా సలీం బేగ్ తదితరులున్నారు.

## చిరుజల్లులకే జలమయంగా రామగుండం నగర రోడ్లు

### - టిఎల్‌పి రాష్ట్ర అధ్యక్షుడు గొర్రె రమేష్

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం నగరంలో ఇటీవల కురిసిన చిరుజల్లులకే రోడ్లని జలమయంగా మారాయని తెలంగాణ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గొర్రె రమేష్ అన్నారు. తెలంగాణ లేబర్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం రామగుండం కార్పొరేషన్‌లోని 25వ డివిజన్‌లోని రోడ్లను ఆయన పరిశీలించారు. రాజీవ్ హైవే నుంచి మొదలుకుంటే కెసిఆర్ కాలనీ మెయిన్ రోడ్డు వరకు, పద్మావతి కాలనీ, ప్రగతి కాలనీ, ఆర్టీసీ కాలనీ, సాయి నగర్ కాలనీ, శారదనగర్ కాలనీలలోని రోడ్లన్ని అధ్వాన్న స్థితిలో ఉన్నాయని, రాజీవ్ హైవే నుంచి కెసిఆర్ కాలనీ రోడ్డు వరకు రోడ్డు డ్రైనేజీ వేయడం కోసం డిసెంబర్ 15, 2022న ఎమ్మెల్యే కోరుకంటి చందర్ శిలాఫలకం వేయడం జరిగిందని, కానీ ఇప్పటి వరకు 50వేల రూపాయల పనులు కూడా జరగలేదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పేరు మీద ఉన్న కాలనీకే ఈ గతి పడితే సామాన్య ఏరియాలో పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఎమ్మెల్యే రామగుండం కార్పొరేషన్‌ను అద్భుతంగా తీర్చిదిద్దుతున్నామంటున్నారని, ఎక్కడ అభివృద్ధి జరిగిందో చెప్పడం లేదని అన్నారు. కార్యక్రమంలో నాయకులు జనగాం లింగయ్య, గాజుల రమేష్, తిరుపతి, కన్నం భాను చందర్, చిట్యాల మోహన్ రెడ్డి, చెరుకు పైడి, పొన్నం రజిత, ప్రణీత రెడ్డి, రాజేందర్, రామచందర్, ఈశ్వరయ్య, మాతంగి కొమురయ్య, రాజయ్య తదితరులున్నారు.



## కూరగాయల మార్కెట్‌లో కనీస సౌకర్యాలు కల్పించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని అతి పెద్ద కూరగాయల మార్కెట్‌లో కనీస సౌకర్యాలు లేక ప్రజలు, ఆసాములు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఐ కార్యదర్శి కె.కనకరాజ్ అన్నారు. గోదావరిఖని కూరగాయల మార్కెట్‌లో కనీస సౌకర్యాలు కల్పించాలని మున్సిపల్ కమీషనర్ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోషిక మోహన్, నగర సహాయ కార్యదర్శి తాళ్లపల్లి మల్లయ్య, హమాలీ కార్మిక సంఘం నాయకులు ఎం.ఎ.గౌస్‌తో కలిసి ఆయన మంగళవారం నగర కమీషనర్ బి.సుమన్ రావుకు వినతి పత్రాన్ని సమర్పించారు. పార్కింగ్ స్థలం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, మార్కెట్ కనీస సౌకర్యాలు కల్పించాలని, ప్రధానంగా మార్కెట్‌లో మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని ఈ వినతి ద్వారా కోరారు. వినతి అందించిన వారిలో నాయకులు కండె లక్ష్మణ్, బండారి రవి, బొల్ల లక్ష్మినారాయణ తదితరులున్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

### -డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



వలిగొండ, ప్రభాతవార్త :

మండలంలోని నాతాళ్లగూడెం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో పొట్టోళ్ళ ఎల్లస్వామి మృతిచెందారు. మంగళవారం వారి కుటుంబాన్ని పరామర్శించి ఆడపిల్లలకు అండగా ఉంటానని ధైర్యం చెప్పి ఆర్థికంగా తోడు ఉంటానని హామీ ఇచ్చి రూ.20వేల నగదు అందజేశారు. అదేవిధంగా ఉద్దగిరి నాగేష్ కూడా పక్షవాతం రావడంతో రూ.10వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్‌రాజు ,మండల పార్టీ అద్యక్షులు పాశం సత్తిరెడ్డి, నాతాళ్ళగూడెం సర్పంచ్ ఉలిపే మల్లేశం, గ్రామ శాఖ అధ్యక్షులు పలుసం బాలరాజు, బత్తిని లింగయ్య, సహాదేవ్, బోళ్ళ శ్రీనివాస్, కంకల కిష్టయ్య, మాజీ ఎంపీటీసీ పల్సం సతీష్, ఉద్దగిరి భాస్కర్, గరిసె రవి, బెలిదే నాగేశ్వర్, కాసుల వెంకన్న, పాండు, సుక్కకిషన్, సుధాకర్, బాలేశ్వర్, సంజీవ, లింగస్వామి, సాయిలు, కిష్టయ్య, శివకుమార్, నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్ ముందు పెన్షనర్‌ల నిరసన

రాజాపేట, ప్రభాతవార్త :

పెన్షనర్ల జేఏసీ ఆధ్వర్యంలో 28న కలెక్టరేట్‌ల వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపి జిల్లా కలెక్టర్‌కు అత్యవసర డిమాండ్‌లను తెలియజేస్తూ మెమోరాండం సమర్పించాలని యాదాద్రి భువనగిరి జిల్లా ప్రభుత్వ పెన్షన్‌దారుల సంయుక్త కార్యాచరణ సమితి పిలుపునిచ్చింది. మంగళవారం వారు మాట్లాడుతూ .. కలెక్టరేట్ నందు జరిగే నిరసనకు పెన్షనర్‌లు అదిక సంఖ్యలో పాల్గొని మన డిమాండ్‌లను సాధించుటకు సహకరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు బండారు రవివర్ధన్, కడారు రమేష్‌బాబు, బొమ్మకంటి బాలరాజు తెలిపారు.

## బిల్యాతండా యువకులకు బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్టు అందజేత

తుర్కపల్లి ప్రభాతవార్త:



మండలంలోని బిల్యా నాయక్ తండా గ్రామంలో మంగళవారం బీర్ల ఫౌండేసన్ చైర్మన్, ఆలేరు నియోజకవర్గం ఇంచార్జి బీర్ల ఐలయ్య సహాకారంతో బిల్యా తండా గ్రామ శాఖ ఆధ్వర్యంలో మైత్రి బంజార యూత్ యువకులకు క్రికెట్ కిట్టును అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనావత్ శంకర్‌నాయక్, మండల ప్రధాన కార్యదర్శి చాడ భాస్కర్‌రెడ్డి, రుస్తాపూర్ ఎంపీటీసీ ధనావత్ మోహన్‌బాబునాయక్, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు రఘు, గ్రామశాఖ అధ్యక్షులు మడోత్ సుధాకర్ నాయక్, నాయకులు బిచ్చు నాయక్, శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామయువకులు పాల్గొన్నారు.

## యువకులకు వాలీబాల్ కిట్లను అందజేసిన మాజీ ఎంపీటీసీ

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలోని యువకులకు వాలీ బాల్ కీట్టును ఆలేరు మార్కెట్ మాజీ డైరెక్టర్, మాజీ ఎంపీటీసీ గుగులోతు బద్దు నాయక్ మంగళవారం బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువకులకు చదువుతోపాటు ఆటల్లో కూడా ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాడిశెట్టి సురేందర్, సంతోష్, వీరు, బద్రి, నవీన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 4 పరీక్షలకు పకడ్బందీగా నిర్వహించాలి

## రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి



**భువనగిరి, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నియమ నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ గ్రూప్ 4 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డి.శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వచ్చే జూలై 1న నిర్వహించబడే గ్రూప్ 4 పరీక్ష నిర్వహణకు సంబంధించి ఛీఫ్ సూపరింటెండెంట్లు, రూట్ ఆఫీసర్లు, లైజనింగ్ అధికారులతో నిర్వహించబడిన సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ .. జిల్లాలో పరీక్షల నిర్వహణకు 70 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, దీని కోసం 10 రూట్లను రూపొందించడం జరిగిందని, పరీక్షల నిర్వహణకు 70 మంది ఛీఫ్ సూపరింటెండెంట్లు, 74 మంది లైజనింగ్ అధికారులు, 38 మంది రూట్ ఆఫీసర్లను నియమించడం జరిగిందని, జిల్లాలో మొత్తం 19,800 మంది అభ్యర్థులు పరీక్షలు వ్రాయనున్నట్లు తెలిపారు. జూలై 1న జరిగే పరీక్షలు ఉదయం 10 గంటల నుండి 12.30 గంటల వరకు మధ్యాహ్నం 2.30 గంటల నుండి 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నియమ నిబంధనలు ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పాటించాలని, ఇన్విజిలేటర్లతో ముందుకు అవగాహన సమావేశం ఏర్పాటు చేసుకుని నిబంధనలను క్షుణ్ణంగా వివరించాలని సూచించారు. పరీక్షా కేంద్రంలోనికి సెల్‌ఫోన్‌లు, వాచీలు, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్‌కు అనుమతి లేదని, పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులను పరీక్ష కేంద్రాలకు అనుమతించే ముందు వారి వద్ద సెల్‌ఫోన్‌లు, వాచీలు, క్యాలిక్యులేటర్లు, బ్లూటూత్, పెన్‌డ్రైవ్‌లు, హియరింగ్ ఎయిడ్స్ తదితర ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ లేకుండా క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపించాలన్నారు. అభ్యర్థులు షూ ధరించి రావద్దని, ధరించి రావాలని, అభ్యర్థులతో పాటు ఇన్విజిలేటర్లకు కూడా సెల్‌ఫోన్‌లు అనుమతించవద్దని అన్నారు. పరీక్ష కేంద్రంలోనికి ఐడి కార్డ్, హాల్ టిక్కెట్ లేకుండా అభ్యర్థులను ఎవ్వరిని అనుమతించవద్దని తెలిపారు. ముందుగా తహసిల్దార్లు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి వసతులపై జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. దివ్యాంగ అభ్యర్థుల కోసం భవనంలో కింద ఫ్లోర్‌లో ఉన్న గదులు కేటాయించాలని సూచించారు. సమావేశంలో భువనగిరి రెవెన్యూ డివిజన్ అధికారి భూపాల్‌రెడ్డి, చౌటుప్పల్ రెవెన్యూ డివిజనల్ అధికారి ఉపేందర్‌రెడ్డి, కలెక్టరేట్ విభాగం సూపరింటెండెంట్లు శ్రీనివాసరాజు, గిరిధర్, మానస తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల వల్ల ఆరోగ్యం, జీవితం నాశనం





### పూర్తి నిరోధానికి ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి

### ఆలేరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జీ సూర సుమలత

**రాజాపేట, ప్రభాతవార్త :** మాదకద్రవ్యాల వినియోగం వల్ల వ్యక్తి ఆరోగ్యం జీవితం నాశనమవుతుందని ఆలేరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి రాజాపేట మండలం లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ సూర సుమలత అన్నారు. సోమవారం సాయంత్రం రాజాపేటలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవంను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ .. మాదకద్రవ్యాలు వినియోగంతో ఆర్థిక నష్టం, ప్రాణనష్టంతో పాటు చట్ట వ్యతిరేక కార్యకలాపం కావడంతో కేసుల పాలవుతారని వివరించారు. ప్రస్తుతం 5 శాతం కంటే ఎక్కువగా ప్రపంచంలో మాదకద్రవ్యాల వినియోగం జరుగుతుందని, ప్రత్యక్షంగా, పరోక్షంగా 25 శాతం సంబంధాలు కలిగి ఉన్నారని వివరించారు. తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చేందుకు లక్ష్యాలు సాధించుకునేందుకు విద్యార్థులకు సాగాలని, భవిష్యత్తులో ఉన్న శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులకు తెలిపారు. గురుకుల విద్యాసంస్థల లక్ష్యాలను నెరవేర్చాలని సూర సుమలత ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సి.హెచ్.నరసింహాచార్యులు, ఎస్సై సుధాకర్‌రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రావుల రవీందర్‌రెడ్డి, లీగలైడ్ కౌన్సిల్ పెంట రమేష్, మాజీ అధ్యక్షులు సీసా శ్రీనివాస్‌గౌడ్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గొట్టిపాముల సాయికృష్ణ, న్యాయవాదులు పోశెట్టి రవికుమార్‌లు పాల్గొని మాట్లాడారు. ఆంగ్ల ఉపాధ్యాయులు, ప్రవీణ్ వేదికపైకి ఆహ్వానించారు. ప్రిన్సిపల్ చార్యులు, వ్యాపార సంఘం పక్షాన పెద్ది సంతోష్‌కుమార్ ఉప్పల రమేష్‌లు జడ్జీని సత్కరించారు. అంతకుముందు స్కౌట్ విద్యార్థులు జడ్జికి గౌరవ వందనం చేయగా అనంతరం పాఠశాల కళాశాలను సందర్శించారు. డిసెంబర్ 7, 1987 నాటి 42/112 తీర్మానం ద్వారా మాదకద్రవ్యాల రహిత అంతర్జాతీయ సమాజం యొక్క లక్ష్యాన్ని సాధించడానికి చర్య, సహకారాన్ని బలోపేతం చేయాలనే దాని సంకల్పానికి వ్యక్తీకరణంగా జూన్ 26న మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవంగా పాటించాలని జనరల్ అసెంబ్లీ నిర్ణయించిందని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వ్యక్తులు, సంఘాలు, వివిధ సంస్థలచే ప్రతి సంవత్సరం మద్దతు నిస్తుందని, ఈ గ్లోబల్ ఆచారం చట్టవిరుద్ధమైన మాదకద్రవ్యాలు సమాజానికి ప్రతినిత్యం వహిస్తున్న ప్రధాన సమస్యపై అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకుందని జడ్జీ సూర సుమలత అన్నారు. అనంతరం గురుకుల కళాశాలను సందర్శించిన జడ్జీ పూర్తిగా అసంతృప్తి చెందారు. నిర్వహణ పరిస్థితులను స్వయంగా పరిశీలించి అసహనానికి లోనయ్యారు.

# గ్రూప్-4 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు

### -మిర్యాలగూడ రూట్ ఆఫీసర్ జ్యోతిలక్ష్మి



**మిర్యాలగూడ రూరల్, జూన్ 27 ప్రభాతవార్త :** జూలై 1న జరిగే గ్రూప్-4 పరీక్ష కేంద్రాల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు మిర్యాలగూడ ఎంపిడిఓ, రూట్ ఆఫీసర్ గార్లపాటి జ్యోతిలక్ష్మి అన్నారు. మంగళవారం పట్టణంలో విజేతడిగ్రీకళాశాల, చైతన్య, కెవిఎన్ కళాశాలలు, సెంటిమేరీ స్కూల్, హసిత, నారాయణ డిగ్రీకళాశాలల, నారాయణస్కూల్‌తో పాటు పలు పరీక్ష కేంద్రాలు సందర్శించి కేంద్రాల బాధ్యులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రూప్-4 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని, అన్ని పరీక్ష అభ్యర్థులకు సరిపడా బెంచీలు, తాగునీటి సౌకర్యంతో పాటు సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆమె వెంట లైజన్ ఆఫీసర్, సివిల్‌సప్లయ్ డిటి రావంకృష్ణాసెడ్డి, విజేతడిగ్రీకళాశాల ప్రిన్సిపల్ తెడ్ల ధనుంజయులున్నారు.

## విధుల నిర్వహణలో ప్రథమస్థానంలో నిలిచిన జిల్లా పోలీస్ శాఖ

### - డిజిపి చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్న ఎస్పి



**ప్రభాతవార్త సూర్యాపేట :** జిల్లా పోలీస్‌శాఖ కొంతకాలంగా మెరుగైన పని తీరును కనపరుస్తూ పోలీస్ పని విభాగాలలో నిరంతరం కృషి చేస్తూ ప్రతిభ కనపరచడంతో జిల్లా ఎస్పి ఎస్.రాజేంద్రప్రసాద్ మంగళవారం డిజిపి అంజన్‌కుమార్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాని న్ని అందుకున్నారు. పోలీస్ పని విభాగాల కమ్యూనిటీ కార్యక్రమాలు, 5 ఎస్ అమలు, పెట్రోకార్, బ్లూకోల్ట్, డయల్-100 కాల్స్ నిర్వహణ, పోలీస్‌స్టేషన్ నిర్వహణ, సమన్లు, వారంట్, కోర్టు మానటరింగ్, రోడ్డు భద్రత, పోలీస్ హెచ్‌ఆర్‌ఎంఎస్, పోలీస్ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ నిర్వహణలో ప్రతిభ కనబరుస్తూ ప్రథమస్థానం లో నిలవడంతో ఈ ప్రశంసాప త్రాన్ని అందుకున్నారు. దరా ్యప్తులో ఉన్న కేసులను త్వరగా కోర్టుకు దాఖలు చేయ డంలో రాష్ట్రంలో జిల్లా పోలీస్ ప్రతిభ, కేసులలో నేరస్థులకు శిక్షలు అమలు, లోక్ అదాలత్ కేసుల పరిష్కారంలో ప్రతిభ చూపడం, అనుమానితుల వేలిముద్రల తనిఖీలో రా ష్ట్రంలో జిల్లా ప్రథమస్థానంలో నిలిచింది. ఈ సంద ర్భంగా జిల్లా పోలీస్ సిబ్బంది పనితీరును, ఎస్‌పి రాజేంద్రప్రసాద్‌ను రాష్ట్ర డిజిపి అంజన్‌కుమార్ హైద్రాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోలీస్ అధికారుల సమీక్ష సమావేశంలో అభినందించి ప్రశంసాపత్రాన్ని అందజేశారు. అంతేగాకుండా పలువురు సీనియర్ అధికారులు కూడా అభినందనలు తెలిపారు. ఎస్‌పి రాజే ంద్రప్రసాద్ మాట్లాడు తూ అధికారుల సూచనల మేరకు సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటూ జిల్లా పోలీస్‌శాఖ ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తుందన్నారు. పని విభాగాలను సిబ్బంది సమర్థవంతంగా నిర్వహిస్తుందన్నారు. సిబ్బంది అహర్నిశ లు కృషి చేయడం ఫలితంగానే జిల్లా ప్రథమస్థానంలో నిలిచిందన్నారు.

# పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు గద్దర్ మద్దతు

### భట్టి విజయవంతం కావాలన్న గద్దర్



**సూర్యాపేట, జూన్ 27, ప్రభాతవార్త:** సీఎల్పీ నేత భట్టి విక్రమార్క 104 రోజులుగా చేస్తున్న పాదయాత్రకు ప్రజా యుద్ధ నౌక గద్దర్ మరోసారి తన సంపూర్ణ మద్దతును ప్రకటించారు. మంగళవారం సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం తిమ్మాపురం గ్రామంలో పాదయాత్ర చేస్తున్న భట్టి విక్రమార్కతో కలిసి ఆయన కూడా ముందుకు నడిచారు. ఈ సందర్భంగా తిమ్మాపురం గ్రామంలో ఆయన మాట్లాడారు. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ వద్ద భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్ర చారిత్రాత్మకమైందని అన్నారు. ప్రజాపార్టీని రిజిస్టర్ చేసిన తరువాత ఒక పార్టీగా మద్దతు తెలుపుతున్నట్లు చెప్పారు. పదేళ్ల నుంచి సాగుతున్న నియంతల పాలనకు గుణపాఠాలు ప్రజలంతా చెప్పాలని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి కాంగ్రెస్ నాయకులు భట్టి విక్రమార్కలా పల్లెలోకి వెళ్లాలన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రతి ఇంటిని ఒక బూత్‌గా ఓట్ల శక్తిగా మార్చి నియంతల పాలనకు ముగింపు పలకాలన్నారు. గత పదేళ్లుగా సాగుతున్న పాలనపై యువత ఒక మంచి నిర్ణయం తీసుకుని కాంగ్రెస్ పార్టీ ఒట్లేయాలని ఆయన పిలుపునిచ్చారు.